Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు సంపుటి : 02 సంచిక : 362 , పేజీలు : 08, వెల రూ. 4 రూ/ శనివారం 19 - 07 - 2025

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309



ఎంపీ మిథున్ అరెస్ట్ కు రంగం సిద్ధం - సుప్రీంలో కీలక పరిణామాలు..!!

2లో

## 150 దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు: ట్రంప్

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న ట్రంప్



ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 150కిపైగా దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు మిగతా 2లో

## అమెరికా నుంచి 1,563 మంది భారతీయుల బహిష్కరణ

ఈ ఏడాది జనవరి 20న అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు అమెరికా 1,563 మంది భారతీయులను బహిష్కరించి స్వదేశానికి సాగనంపిందని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది.



వాషింగ్టన్: ఈ ఏడాది జనవరి 20న అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యలు చేపట్టిన మిగతా 2లో

## ఒక్కరోజు వ్యవధిలో 3 క్షిపణి పరీక్షలు

లద్దాఖ్‌లో దూసుకెళ్తున్న ఆకాశ్ ప్రైమ్ క్షిపణి

సైనిక పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పేలా భారత్ ఒక్కరోజు వ్యవధిలో మూడు కీలక క్షిపణులు



ఢిల్లీ: సైనిక పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పేలా భారత్ ఒక్కరోజు వ్యవధిలో మూడు కీలక క్షిపణులు.. పృథ్వి-2, అగ్ని-1, ఆకాశ్ ప్రైమ్‌లను విజయవంతంగా పరీక్షించింది. మిగతా 2లో

## యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ.. టెండర్లు పూర్తి

కేసీఆర్ అపరిచితుడిలా వ్యవహరిస్తుండు

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

తెలంగాణకు రెండో రాజధాని అయిన వరంగల్‌లో రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

80 శాతం పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణకు రెండో రాజధాని అయిన వరంగల్‌లో రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 80 శాతం పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. వరంగల్ నగరానికి తలమానికంగా టెక్స్‌టైల్ పార్క్ కూడా రాబోతోందని తెలిపారు. హైదరాబాద్ తర్వాత మిగతా 2లో

## కేసీఆర్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదు

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు లో విచాణను వేగవంతం చేశామని, త్వరలోనే నిజాలన్నీ బయటకు వస్తాయని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నారా లోకేశ్‌ను కేటీఆర్ రహస్యంగా కలిశారని.. అర్ధరాత్రి పూట డిన్నర్ మీట్ పెట్టడానికి కారణం ఏంటని ప్రశ్నించారు.

ఇక కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లి కవితే ఒప్పుకోవడం లేదని పేర్కొన్నారు.

కేసులో విషయంలో తాను అనవసర హడావుడి చేయబోనని అంటూ కానీ, కేంద్రం ఈ విషయంలో తలదూర్చుతూ అడ్డు పడుతోందని ఆరోపించారు.

**కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది**

**కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచన**

**నారా లోకేశ్‌ను కేటీఆర్ రహస్యంగా ఎందుకు కలిశారు**



కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతిపై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.. తాము అధికారంలోకి వచ్చాకే అరెస్టులు చేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. మిగతా 2లో

## ఆంధ్రా ప్రాజెక్టులు కట్టుకున్నా మనకు సమస్య లేదు



2లో

❄హరీశ్‌రావు వాదనలలో పస లేదని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు.

❄ఢిల్లీలో నిన్న నీటి పారుదల అంశాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రులు, అధికారుల సమావేశంలో ఏ అంశాలపై ఏమి మాట్లాడారో స్వయంగా కేంద్ర మంత్రి సీ.ఆర్ పాటిల్ చెప్పిన కూడా హరీశ్‌రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

## భారత్-చైనా సంబంధాల్లో మూడో పక్షానికి చోటు లేదు



2లో

● 2020లో తూర్పు లద్దాఖ్‌లో వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)ని దాటిన తర్వాత భారత్-చైనా మధ్య మెరుగుపడుతున్న ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో పక్షానికి (పాకిస్తాన్) చోటు లేదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు.

## నాపై నీచమైన వ్యాఖ్యలు చేసిన భానుపై చర్యలు తీసుకోండి

**రూ. 2 వేలు ఇస్తే ఏమైనా చేసేదని భాను అన్నారు**

గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసిన రోజా

వ్యాంప్ కు ఎక్కువ అని నీచంగా మాట్లాడారని ఆవేదన

చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమిషన్ కు ఫిర్యాదు



నగరిలో టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్, వైసీపీ మాజీ మంత్రి రోజా మధ్య మిగతా 2లో

## 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం

**ధాన్యం సేకరణ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైంది**

కానూరులో రైస్ మిల్లర్ల ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల సమావేశం

కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందని వివరణ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం, కేంద్రానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ (విరిగిన) బియ్యంతో సరఫరా మిగతా 2లో

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి పరిపాలన సాగుతోంది



●మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. అమలు పై మంత్రి కీలక వ్యాఖ్యలు

●రాష్ట్రంలోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లకు అవార్డులు మిగతా 2లో

## తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం, స్టోరేజీపై దృష్టి పెట్టాలి

గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

"మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను.

ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది.

**మీ ఆలోచనలు తెలుసుకోవడానికే వచ్చాను'**

**విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే.**

అమరావతి: గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని మిగతా 2లో

పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూములు ఇచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం పేర్కొన్నారు.



## మీ నాన్నకు మచ్చ తెస్తున్నావు



❄అక్కలాంటి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటి?

❄రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గాలి భానుప్రకాశ్

❄మీ నాన్న ఎంతో నీతిగా బతికారన్న లక్ష్మీపార్వతి

❄మనిషిగా పుట్టినవాడు సంస్కారంతో ఉండాలని హితవు మిగతా 2లో

## 150 దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు: ట్రంప్

విధించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయా దేశాలకు సుంకాల రేట్లు తెలియజేస్తూ లేఖలు పంపనున్నట్లు వెల్లడించారు. 150కిపైగా దేశాలకు నోటీసులు పంపించనున్నామని, అందులోనే సుంకం రేటు పేర్కొంటామని చెప్పారు. ఈ దేశాలన్నింటికీ ఒకే విధంగా సుంకాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. అవన్నీ పెద్ద దేశాలు కాదని, తమతో అంతగా వ్యాపారం చేయవని పేర్కొన్నారు. ఈ సుంకాలు 10 లేదా 15 శాతం ఉంటే అవకాశం ఉందని చెప్పారు."మేము 150 కి పైగా దేశాలకు చెల్లింపు నోటీసు పంపబోతున్నాము. చెల్లింపు నోటీసు సుంకం రేటు ఏమిటో తెలియజేస్తుంది. ఆ లేఖలను అందుకునే వాణిజ్య భాగస్వాములు. పెద్ద దేశాలు కావు. వారు అంత వ్యాపారం చేయరు" అని ట్రంప్ బుధవారం వైట్ హౌస్‌లో విలేకరులతో అన్నారు. రియల్ అమెరికాస్ వాయిస్ బ్రాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ రేటు బహుశా 10 లేదా 15 శాతం ఉంటుందని, తాము ఇంకా నిర్ణయించలేదని అన్నారు.

## అమెరికా నుంచి 1,563 మంది భారతీయుల బహిష్కరణ

నాటి నుంచి ఇప్పటివరకు అమెరికా 1,563 మంది భారతీయులను బహిష్కరించి స్వదేశానికి సాగనంపిందని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. బహిష్కరించిన వారిలో ఎక్కువ మందిని వాణిజ్య విమానాల్లో తిప్పి పంపించిందని విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.ట్రంప్ తొలిసారిగా అధ్యక్షుడిగా సేవలందించిన కాలంలో మొదటి నెలలోనే 37,660 మంది వివిధ దేశాలకు చెందిన వలసదారులను బహిష్కరించడం గమనార్హం. జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో కేవలం 3,000 మందిని మాత్రమే బహిష్కరించడం గమనార్హం. ప్రస్తుతం 18,000 వేలకుపైగా భారతీయులు సరైన పత్రాలు లేకుండా జీవిస్తున్నట్లు అమెరికా సిద్ధం చేసిన ఒక నివేదిక పేర్కొంది.

## ఒక్కరోజు వ్యవధిలో 3 క్షిపణి పరీక్షలు

నిర్వహణ, సాంకేతికతకు సంబంధించి నిర్దేశిత పరామితులను అవి సజావుగా అందుకున్నాయని రక్షణ శాఖ వెల్లడించింది. స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులైన పృథ్వీ-2, అగ్ని-1లను ఒడిశాలోని చాందీపుర్‌లో సమీకృత పరీక్షా కేంద్రం నుంచి గురువారం స్ట్రాటెజిక్ ఫోర్సెస్ కమాండ్ పరీక్షించింది. పృథ్వీ-2 క్షిపణి 350 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదిస్తుంది. అది 500 కిలోల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. అగ్ని-1 క్షిపణి 700-900 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. వెయ్యి కిలోల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు.మరోవైపు- ఎత్తయిన ప్రాంతాల్లో పోరాట సామర్థ్యాలను మరింత పెంచుకునే లక్ష్యంతో దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్ ప్రైమ్ క్షిపణిని లద్దాఖ్‌లో బుధవారం పరీక్షించారు. రెండు హైస్పీడ్ గగనతల లక్ష్యాలను అది విజయవంతంగా ఛేదించింది. ఆకాశ్ ప్రైమ్ అనేది భారత సైన్యం కోసం రూపొందించిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థలోని అప్‌గ్రేడెడ్ వేరియంట్. సముద్ర మట్టం నుంచి 4,500 మీటర్లకుపైగా ఎత్తున్న ప్రాంతాల్లో లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించేందుకు దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్‌ను తాజాగా అందులో పొందుపరిచారు. ప్రస్తుతం లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ)కు చేరువగా ఈ క్షిపణిని పరీక్షించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఆంధ్రా ప్రాజెక్టులు కట్టుకున్నా మనకు సమస్య లేదు

హరీశ్‌రావు వాదనలలో పస లేదని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో నిన్న నీటి పారుదల అంశాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రులు, అధికారుల సమావేశంలో ఏ అంశాలపై ఏమి మాట్లాడారో స్వయంగా కేంద్ర మంత్రి సీ.ఆర్ పాటిల్ చెప్పిన కూడా హరీశ్‌రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మీటింగ్ లో ఏ ఏ అంశాలు, ఏమి మాట్లాడారో స్పష్టంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి చెప్పినా కూడా హరీశ్‌రావు మెదడు కు ఎక్కనట్టు ఉందని ఫైర్ అయ్యారు.

## భారత్-చైనా సంబంధాల్లో మూడో పక్షానికి చోటు లేదు

2020లో తూర్పు లద్దాఖ్‌లో వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసీ)ని దాటిన తర్వాత భారత్-చైనా మధ్య మెరుగుపడుతున్న ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో పక్షానికి (పాకిస్తాన్) చోటు లేదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు.ఇటీవల చైనా పర్యటనకు వెళ్లిన జైశంకర్ అక్కడ ఆ దేశ విదేశాంగ మంత్రి వాంగ్ యీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు సంబంధించిన అంశాల్లో మరో పక్షానికి జోక్యం ఉండకూడదని వాంగ్ యీతో తేల్చి చెప్పారు. ఇదే సమయంలో గత అక్టోబర్‌లో చైనాతో కుదిరిన ఒప్పందంలో భాగంగా డెప్సాంగ్, డామ్‌చోక్‌లలో భారత సైన్యం పెట్రోలింగ్ పునరుద్ధరణ జరగడంపై జైశంకర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భారత్-చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు సరిహద్దుల్లో స్థిరమైన పరిస్థితులు కీలకమని, తూర్పు లద్దాఖ్‌లో అతిక్రమణ, గాల్వాన్ ఘర్షణ జరిగి ఐదేళ్లు గడిచినందున ఇప్పుడు రెండు దేశాల సైన్యం ఉద్రిక్తతలను తగ్గించడంపై దృష్టి పెట్టాలని సూచించారు.అదేవిధంగా, రెండు దేశాల మధ్య వస్తువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, భారత్‌కు ఎగుమతుల విషయంలో ఎటువంటి పరిమితులను విధించకూడదని జైశంకర్ ఆ దేశ పొలిట్‌బ్యూరో సభ్యుడు వాంగ్‌కు స్పష్టం చేశారు. కాగా, రెండు రోజుల పర్యటనకు చైనాకు వెళ్లిన జైశంకర్, షాంఘై సహకార సమ్మ(ఎస్‌-సీఓ) కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కలిసి ద్వపాక్షిక సంబంధాలపై చర్చించారు.

## మీ నాన్నకు మచ్చ తెస్తున్నావు

నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ వైసీపీ నాయకురాలు రోజాపై చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.కాగా భానుప్రకాష్ వ్యాఖ్యలపై ఎన్టీఆర్ భార్య, వైసీపీ నాయకురాలు లక్ష్మీ పార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ నాన్న కృష్ణమనాయుడు ఎంతో నీతిగా బ్రతికాడని, ఎవరినీ వ్యక్తిగతంగా దూషించలేదని అలాంటి వ్యక్తికి మచ్చ తెస్తున్నవాని మండిపడ్డారు. మనిషిగా పుట్టినవాడు సంస్కారంతో ఉండాలని, మహిళలపై అందునా అక్కలాంటి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి మాటలు మాట్లాడితే మంత్రి పదవి ఇస్తారని ఆశాపడుతున్నావేమో గాని, నీ విలువ పోతుందని గుర్తించమని హితవు పలికారు. రాజకీయాల్లో వచ్చి అన్నీ అక్రమ పనులు, అక్రమ సంపాదన చేస్తున్నావని, ఏదోకరోజు ఇవన్నీ నిన్ను ముంచేస్తాయని లక్ష్మీ పార్వతి హెచ్చరించారు.మాజీ మంత్రి రోజా వ్యాంప్ కు ఎక్కువ హీరోయిన్ కు తక్కువ అంటూ నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ చేసిన వ్యాఖ్యలు వేడి పుట్టిస్తున్నాయి. రూ. 2 వేలు ఇస్తే రోజా ఏమైనా చేసేదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ నాయకురాలు లక్ష్మీపార్వతి మండిపడ్డారు. మీ నాన్న గాలి ముద్దుకృష్ణమనాయుడు ఎంతో నీతిగా బతికారని... ఎవరినీ వ్యక్తిగతంగా దూషించలేదని... అలాంటి వ్యక్తికి మచ్చ తీసుకొస్తున్నావని అన్నారు. మనిషిగా పుట్టినవాడు సంస్కారవంతంగా ఉండాలని... అక్కలాంటి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మంత్రి పదవి వస్తుందేమోనని ఆశపడుతున్నావేమో... సమాజంలో నీ విలువ పోతుందని అన్నారు. అక్రమ పనులు, అక్రమ సంపాదన చేస్తున్నావని... ఏదో ఒకరోజు ఇవన్నీ నిన్ను ముంచేస్తాయని హెచ్చరించారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి పరిపాలన సాగుతోంది

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి పరిపాలన సాగుతోందని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అనంతపురంలో ఇవాళ(శుక్రవారం) ఆయన విలేకరులతో మాట్లాడుతూ..మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి జరిగితేనే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సీఎంకు ఉన్న అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వం మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. ప్రజల పై చెత్త పన్ను వేసి, ఆ చెత్తను కూడా తీయకుండా వెళ్లిపోయారని విమర్శించారు. హామీ ఇచ్చిన విధంగా తమ ప్రభుత్వం చెత్త పన్ను తీసేసిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.రాష్ట్రపతి ద్రౌపదీముర్ము చేతుల మీదుగా ఏపీ మంత్రి నారాయణ స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు అందుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఐదు అవార్డులకు ఏపీలోని 5 నగరాలు ఎంపికయ్యాయి.విజయవాడ, గుంటూరు, జీవీఎంసీ, రాజమహేంద్రవరం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు అవార్డులు దక్కాయి.

## ఎంపీ మిథున్ అరెస్ట్ కు రంగం సిద్ధం - సుప్రీంలో కీలక పరిణామాలు..!!

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ కు రంగం సిద్దమైంది. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి అరెస్ట్ కోసం వారంట్ కోరుతూ కోర్టులో సిట్ అధికారులు పిటీషన్ దాఖలు చేసారు.ఇప్పటికే హైకోర్టు మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ డిస్మిస్ చేసింది. దీంతో, మిథున్ సుప్రీంను ఆశ్రయించారు. అక్కడ వాదనల తరువాత మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ ను తిరస్కరించింది. ఇదే సమయం లో కీలక వ్యాఖ్యలు చేసింది. ముందస్తు బెయిల్ దక్కకపోవటంతో.. ఇక, ఏ క్షణమైనా మిథున్ అరెస్ట్ ఖాయంగా కనిపిస్తోంది.ఏపీ లిక్కర్ కేసులో హైకోర్టులో ఊరట దక్కకపోవటంతో.. మిథున్ రెడ్డి సుప్రీంను ఆశ్రయించారు. ఈ కేసులో మిథున్ తరపున వాదనలు వినిపించిన అభిషేక్ సింఘ్వీ ఇప్పటికే సిట్ దర్యాప్తునకు మిథున్ సహకరిస్తున్నారని.. విచారణకు హాజరయ్యారని వివరించారు. ప్రభుత్వం తరపు ముఖుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. కాగా.. అరెస్ట్ చేయకుండా ఛార్జ్ షీట్ దాఖలు పైన సుప్రీం కోర్టు ప్రశ్నించింది.విచారణకు సహకరిస్తున్న సమయంలో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని మిథున్ తరపు న్యాయవాది కోరారు. కాగా, న్యాయస్థానం మాత్రం మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ డిస్మిస్ చేసింది. ఇదే సమయంలో సిట్ వారెంట్ కోసం కోర్టులో పిటీషన్ దాఖలు చేయటంతో ఇక మిథున్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం సాగుతోంది. లిక్కర్ కేసులో మిథున్ సరెండర్ కు సమయం కావాలని ఆయన తరపు న్యాయవాదులు సుప్రీంను కోరగా.. టేక్ యువర్ టైం అని ధర్మాసనం స్పష్టం చేసింది.

# కేసీఆర్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదు

కేసీఆర్ మొదట అసెంబ్లీకి రావాలని సూచించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేటీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసు లో విచాణను వేగవంతం చేశామని, త్వరలోనే నిజాలన్నీ బయటకు వస్తాయని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసులో విషయంలో తాను అనవసర హడావుడి చేయబోనని అంటూ కానీ, కేంద్రం ఈ విషయంలో తలదూర్చుతూ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతిపై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.. తాము అధికారంలోకి వచ్చాకే అరెస్టులు చేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాపాడేందుకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని.. అందుకే కాళేశ్వరంతో పాటు ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ వారి చెప్పుచేతల్లోనే ఉన్నాయి కాబట్టి పని సులువు అవుతుందనే భావనలో కిషన్ రెడ్డి ఉన్నారేమోనని కామెంట్ చేశారు.

### లోకేష్ తో కేటీఆర్ భేటి వెనుక

కాగా, నారా లోకేశ్‌ను కేటీఆర్ రహస్యంగా కలిశారని.. అర్ధరాత్రి పూట డిన్నర్ మీట్ పెట్టడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఇక కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లి కవితే ఒప్పుకోవడం లేదని పేర్కొన్నారు. కొడుకు కేటీఆర్‌కు కేసీఆర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదాను ఇవ్వడం లేదని.. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో లేక స్లీపింగ్ ప్రెసిడెంటో తనకు తెలియదని సెటైర్లు వేశారు. ముందు ఆయన కుటుంబం అంతా ఒక తాటిపైకి రావాలని, ఆ తరువాత రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించాలని హితవు పలికారు. తనకు ఎవరితో ఎలాంటి శత్రుత్వాలు.. వైరుధ్యాలు లేవని.. కేసీఆర్ కేవలం తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని రేవంత్ అన్నారు.

సమస్యల పరిష్కారానికి ఫామ్ హౌస్ కా..

రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ఢిల్లీకి కాకపోతే.. ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పదే పదే సీఎం ఢిల్లీకి వెళ్తున్నాడని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న కామెంట్స్‌పై ఆయన ఫైర్ అయ్యారు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తున్నాయన్నారు. బనకచర్ల పై జలశక్తి సమావేశంలో ఏం జరిగిందో కేంద్రమే చెప్పిందని తెలిపారు. దీనిపై మాట్లాడేందుకు ఏమీ లేదన్నారు.

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని..వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో రేవంత్ మాట్లాడారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చితీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు.

### కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు

"నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది.

# తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం, స్టోరేజీపై దృష్టి పెట్టాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. 5 గిగావాట్ల హరిత విద్యుత్ తయారు చేయాలని ప్రధాని మోదీ లక్ష్యంగా నిర్దేశించారు. నీతి ఆయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ హైడ్రోజన్ వ్యాలీగా మారనుంది" అని సీఎం అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను హైడ్రోజన్ వ్యాలీగా రూపొందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్-2025 జరుగుతోంది.సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈఓలతో ప్రత్యేకంగా సీఎం సమావేశం అయ్యారు. సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు, ఆవిష్కరణ తెలుసుకోవడానికి వచ్చానన్నారు. విద్యుత్ సంస్కరణలను మొదట్లో ప్రారంభించింది తానేనని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సంస్కరణలు అమలు చేసినందుకు అప్పట్లో అధికారం కోల్పోయామన్నారు. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీ పై దృష్టి పెట్టాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందన్నారు. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారురాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎకో సిస్టం ద్వారా ఆయా ప్రాజెక్టులతో పాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ధి కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు.సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, కె.అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ లు హాజరయ్యారు. ఎస్ఐపీబీ సమావేశానికి సీఎస్ కె.విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. పరిశ్రమలు-వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి.

సమీకృత ప్రణాళికతో పారిశ్రామిక ప్రాజెక్టులు

పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ.. టెండర్లు పూర్తి

వరంగల్ సహా పలు నగరాలను డెవలప్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని పాలకులంతా హైదరాబాద్ చుట్టూనే ఫోకస్ చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీను 20 ఉత్తరాలు రాసినా కూడా కేసీఆర్ వరంగల్ అభివృద్ధికి సహకరించలేదని కామెంట్ చేశారు. వరంగల్‌లో విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఎక్కడా విమానాశ్రయాలు లేవన్నారు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్టకు ఎంఎంటీఎస్ విస్తరిస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో హైదరాబాద్ ప్రజల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ప్రధాని కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని రైల్వే శాఖకు ఆదేశాలను జారీ చేశారని పేర్కొన్నారు. పనులకు టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ పొడిగింపు ప్రాజెక్టుకు మొదట రూ.330 కోట్లని అనుకున్నామని.. కానీ, బడ్జెట్ పెరిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు కొమురవెల్లి మల్లన్న పుణ్యక్షేత్రంలో కూడా కొత్తగా రైల్వే స్టేషన్‌కు పొరుగు రాష్ట్రం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేశామని గుర్తు చేశారు. ఆ రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి కావొస్తున్నాయని స్పష్టం చేశారు.బనకచర్ల విషయంలో జోక్యం చేసుకుంటే.. ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని.. ఒకవేళ పట్టించుకోకపోతే ఎందుకు మీకు ఆ అంశం అక్కర్లేదా అని కామెంట్ చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉన్నప్పుడు కేంద్ర జోక్యం ఉండొద్దా అని ఆయన ప్రశ్నించారు. బనకచర్లపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి జడ్జిమెంట్ ఇవ్వదని, కేవలం ఫెసిలిటేటర్ మాత్రమేనని అన్నారు. ఏపీ, తెలంగాణ చర్చలను తప్పుబడుతోన్న బీఆర్ఎస్ గతంలో జగన్‌తో చర్చలు జరపలేదా అని ఫైర్ అయ్యారు. జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిచి గోదావరి జలాలను మళ్లిస్తామని చెప్పలేదా అని ఆక్షేపించారు. కేసీఆర్ అపరిచితుడిలా ప్రవర్తిస్తున్నారని కామెంట్ చేశారు. ఆయనే సైంటిస్ట్, ఇంజినీర్, అధికారి, సీఎంగా వ్యహరించలేదా అని కిషన్ రెడ్డి సెటైర్లు వేశారు.తెలంగాణ కేవలం 700 వందల టీఎంసీల నీళ్లు మాత్రమే వాడుకోలగదని కేసీఆర్ అన్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడాలని.. ఏ రాష్ట్రానికి ఏ రాష్ట్రానికి అనుకూలంగా కేంద్రం తీర్పును ఇవ్వదని అన్నారు. రెండు రాష్ట్రాలు మాట్లాడుకుని పరిష్కారం చేసుకోవాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, అలా కాకుండా కిషన్ రెడ్డి కేసీఆర్‌కు సహకరిస్తున్నారనే కామెంట్లతో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో బీజేపీ కేంద్ర ఎన్నటికీ వెనకడుగు వేయబోదని.. రెండు రాష్ట్రాలకు న్యాయం జరగాలని కోరుకుంటామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు." హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్ని సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది.కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నాం. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి.

# 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం

చేసేందుకు రైస్ మిల్లర్లు సిద్ధం కావాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రైస్ మిల్లర్ల ప్రతినిధులతో జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాలలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించడం ద్వారా పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశంలోని 5 రాష్ట్రాల నుంచి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు హర్యానా, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి 10 శాతం బ్రోకెన్ రైస్‌ను సేకరించేందుకు లక్ష్యాలు ఇచ్చారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రం నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ రైస్ తో కేంద్రానికి సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు వారి సంసిద్ధతను స్పష్టమైన ప్రతిపాదనల ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడి బియ్యం అందించడంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి రైస్ మిల్లర్లకు పిలుపునిచ్చారు. సంబంధిత రైస్ మిల్లర్లు కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి, సరఫరా చేయాల్సిన జవీ= బియ్యంలో బ్రోకెన్ శాతం 10 శాతం మించకుండా చూసుకోవాలన్నారు. నిబంధనల మేరకు రైస్ మిల్లులు అవసరమైన టెస్టింగ్, ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, ఇచ్చిన గడువులోగా సరఫరా చేయాలని ఆయన సూచించారు.నాణ్యమైన బియ్యాన్ని కేంద్రానికి సమయానికి అందించడం వల్ల రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పేరు నిలబెట్టేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన అన్నారు. సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, సంబంధిత అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో ముందడుగు వేయాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐఏఎస్, సివిల్ సప్లై ఎండీ మానవీర్ జిలానీ ఐఏఎస్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు.గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. హరియాణాలోని శికోహ్‌పూర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# నాపై నీచమైన వ్యాఖ్యలు చేసిన భానుపై చర్యలు తీసుకోండి

మాటల యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే భాను ప్రకాష్ రోజాపై అసభ్యకరంగా కామెంట్లు చేశారు.రోజా వ్యాంప్ కు ఎక్కువ హీరయిన్ కు తక్కువ అంటూ మాట్లాడారు. ఆమె రూ.2వేలు ఇస్తే ఏ పని అయినా చేస్తుంది. ఇప్పుడు రెండు వేల కోట్లు సంపాదించింది అంటూ భాను ప్రకాష్ సంచలన వ్యాఖ్యలు చేశారు.దీంతో భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైసీపీ నేతలు, రోజా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భాను ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని తాజాగా ఆమె మహిళా కమిషన్ ను ఆశ్రయించారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ భాను ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఇప్పటికే రోజా భాను ప్రకాష్ పై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. అయితే భాను ప్రకాష్ తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ గతంలో రోజా నారాలోకేష్, సీఎం చంద్రబాబుపై చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇదేనా మీ సంస్కారం అంటూ ప్రశ్నిస్తున్నారు.నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ పై మాజీ మంత్రి రోజా జాతీయ మహిళా కమిషన్ కు, ఏపీ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. రూ. 2 వేలు ఇస్తే రోజా ఏ పనైనా చేసేదని... అలాంటి రోజా ఇప్పుడు రూ. 2 వేల కోట్లు సంపాదించిందని తన గురించి భాను ప్రకాశ్ చులకనగా మాట్లాడారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. తనను వ్యాంప్ కు ఎక్కువ... హీరోయిన్ కు తక్కువని నీచమైన వ్యాఖ్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ గురించి ఎవరైనా ఇంత నీచంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడిన భాను ప్రకాశ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలపై గొంతెత్తినందుకు గాలి భాను తనను దుర్భాషలాడుతూ బాధ పెట్టారని రోజా అన్నారు. ఇది కేవలం తనకు మాత్రమే జరిగిన అవమానం కాదని... అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించేందుకు ధైర్యం చేసిన ప్రతి మహిళపై జరిగిన దాడి అని చెప్పారు. ఇది ఒక ప్రమాదకరమైన సంస్కృతి అని అన్నారుచిత్తూరు జిల్లా నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఆర్కే రోజా జాతీయ, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేశారు. ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మాజీ మంత్రి రోజా.. కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ టీడీపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని రోజా.. కమిషన్‌ను కోరారు. ఇక, అంతకుముందు.. భాను ప్రకాశ్‌ను అరెస్ట్ చేయాలని రోజా నిన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా.. మహిళలను అవమాన పరచడం, కించ పరచడం అధికార టీడీపీ నేతలుకు పరిపాటిగా మారింది. పత్రికలో రాయడానికి వీలు లేనంతగా బూతులు తిడుతూ ఆర్కే రోజా వ్యక్తిత్వ హననానికి టీడీపీ ఎమ్ములే గాలి భాను ప్రకాష్ పాల్పడ్డారు. మహిళా లోకం అసహ్యించుకునేలా సోషల్ మీడియాలో ఆమెపై అసభ్యకర వ్యాఖ్యలను ట్రోల్ చేశారు. ఈ వ్యవహారంపై ఆర్కే రోజా గురువారం చిత్తూరు జిల్లా నగరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సభ్య సమాజం సిగ్గుపడేలా తనపై ట్రోల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, ఆయన సహచరులు సోషల్ మీడియాలో తన గురించి "రూ.2,000 ఇస్తే ఏ పనైనా చేసేది. మార్కెట్లో ఆ మాట ఉంది. ఆమె నేడు రూ.రెండు వేల కోట్లు సంపాదించింది. ఆమె వ్యాంప్‌కు ఎక్కువ.. హీరోయిన్‌కు తక్కువ. ఈ పిచ్చి దాంతో వాళ్ల పార్టీ నేతకు పిచ్చెక్కిందా.. ఆయన పిచ్చి ఈమెకెక్కిందా తెలియడం లేదు" అని దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరైనా ఇంత నీచంగా మాట్లాడుతారా? అని ఆమె ప్రశ్నించారు. వ్యక్తిత్వ హననం చేసేలా మాట్లాడిన నగరి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు.

Yuvatharam News
యువతరం న్యూస్ The Voice of youth
శనివారం 19-07-2025

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీగా ఆత్మకూరు మోమిన్ మునీర్ భాష ఎంపిక



ఆత్మకూరు ప్రతినిధి జులై 18 యువతరం న్యూస్: వైఎస్ఆర్సిపి రాష్ట్ర అనుబంధ కమిటీల్లో రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రటరీగా నాకు అవకాశం కల్పించిన మన ప్రియతమ నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు నాపై నమ్మకం ఉంచి, ఈ పదవి ఇప్పించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి అదే విధంగా శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు శిల్ప.కార్తీక్ రెడ్డి కి, శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్ప. భువనేశ్వర్ రెడ్డి కి మోమిన్ మునీర్ భాష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మోమిన్ మునీర్ భాష మాట్లాడుతూ రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీగా నా మీద నమ్మకంతో నన్ను నియమించినందుకు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

## మార్కెట్ యార్డు డైరెక్టర్ మా భాష కు ఘనంగా సన్మానం



తుగ్గలి జులై 18 యువతరం న్యూస్: పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మా భాష కు చేన్నంపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామ్ కొండ వెంకటేశ్వర్లు, చెన్నంపల్లి గ్రామ ప్రజలు శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన నాయకులను, కార్యకర్తలను, గుర్తించి వారికి పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ లు న్యాయం చేస్తారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ ఏదైనా ఒక వ్యవస్థలో ఆ వ్యవస్థ కోసం కష్టపడి పని చేస్తే అలాంటి వారికి న్యాయం జరుగుతుందని, అందులో భాగంగా మా భాషకు పదవి రావడం జరిగిందని అన్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మా భాష మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ కు,పదివి రావడానికి సహకరించిన మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడుకు, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి కౌన్సిల్ వెంకటపతి కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అలాగే టిడిపి పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన దేవేంద్ర, అక్బర్, కోటేష్ గౌడ్, రామయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పగిడిరాయి లో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు





తుగ్గలి జులై 18 యువతరం న్యూస్: తుగ్గలి మండలం పరిధిలోని పగడరాయి గ్రామంలో టిడిపి తొలి అడుగు సపరి పరిపాలన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు పాటిల్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోనే అన్ని పథకాలను ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కేవలం ఇంట్లో ఒకరికి మాత్రమే వర్తించేదని, ప్రస్తుతము కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది ఉంటే వారందరికీ పంపిణీ చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, టిడిపి మండల ఉపాధ్యక్షులు వెంకట్ రాముడు చౌదరి,టిడిపి నాయకులు మనోహరచౌదరి,గురుస్వామి,కొమ్ము వెంకటేష్, బీసీ వెంకటస్వామి, బిసి చంద్రశేఖర్, శివ రాముడు, సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్, కొత్తూరు ప్రభాకర్ రెడ్డి, బాలన్న, బాల భాష,చక్రపాణి, మిద్దె రవి, మిద్దె వెంకటేశ్వర్లు, సంఘాల కృష్ణ,దామోదర్, ప్రతాప్ యాదవ్,సర్పంచ్ ఓబులేష్, బర్మా వీరేష్,రంగస్వామి, మహేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, డీలర్ సుంకన్న, పగిడిరాయి సుంకన్న, జంగం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మహా క్షేత్రం నందు శ్రీ స్వామి అమ్మవార్లకు ఊయల సేవ





శ్రీశైలం ప్రతినిధి జులై 18 యువతరం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రం నందు దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్లకు ఉయ్యాల సేవను నిర్వహించనుంది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తర్వాత ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని శ్రీ మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్త్రస్థకంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయల సేవ నిర్వహిస్తారు. ఈ ఊయల సేవను పురస్కరించుకొని శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పుష్పాలంకరణ విశేష పుష్పార్చనలు జరిపించబడతాయి. ఈ పుష్పాలంకరణకు గాను పలు రకాల పుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## వేరే వ్యక్తుల దగ్గర లంచం తీసుకున్నందుకే నా పొలాన్ని సర్వే చేయకునాడంటూ సర్వేయర్ పై మండిపడ్డ రైతు దుగ్గిరెడ్డి








డోన్ ప్రతినిధి జులై 18 యువతరం న్యూస్: నేను నీ చుట్టూ చెప్పులు ఆరిగేలా తిరుగుతున్న నీకు నా పొలం సర్వే చేయాలని అనిపించటం లేదా అంటూ డోన్ తహసిల్దార్ కార్యాలయం నందు సర్వేయర్ కళ్యాణ్ ను డోన్ మండలం కొత్తకోట గ్రామపంచాయతీలోని నక్కలాంపల్లె గ్రామానికి చెందిన రైతు దుగ్గిరెడ్డి నిలదీశాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నేను వృత్తిరీత్యా టైలర్ అయినందువలన బనగానపల్లెలో జీవనం సాగిస్తున్నానని కానీ నాకు నక్కలాంపల్లిలో పొలం ఉందని ప్రభుత్వం మా గ్రామంలో రిసర్వే చేసినప్పుడు రిసర్వేకు సర్వేయర్గా కళ్యాణ్ వచ్చి నా పొలాన్ని కొలిచి వెళ్లాడని కానీ దానికి సంబంధించిన రిపోర్టును ఇవ్వలేదని అందువల్ల నేను మరల సర్వేకు ఆన్లైన్ ద్వారా అప్లై చేయగా ఆయన సర్వేకు రాకుండా నన్ను ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిప్పుతున్నాడాని అసలు ఆయన ఇలా సర్వే కి రాకపోవడానికి కారణం వేరే వ్యక్తులు అతనికి లంచం ఇచ్చినందుకే ఆయన సర్వేకు రావడం లేదని అసలు సర్వేయర్లు ప్రభుత్వ ఉద్యోగుల లేక లంచగొండిలా అంటూ తన బాధను తెలియజేశాడు.

## పోరాటయోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 28 వ వర్ధంతి

### ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు





యాడికి జూలై 18 యువతరం న్యూస్: యాడికి స్వాతంత్ర సమరయోధుడు అనంతపురం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో మూల స్తంభం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,నిరంతరం పేదల పక్షాన పోరాడిన పోరాటయోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం యాడికి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు అభిమానులు మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు వికే ప్రదీప్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించిన వి.కే ఆదినారాయణ రెడ్డి నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల కూలి డబ్బులు కోసం పోరాటాలు చేస్తూ భూస్వాములకు ఎదురు తిరిగి అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారు. ఆయన కరువు ప్రాంతం అయినటువంటి రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని ఉద్దేశంతో ఆనాడు అనేక రూపాలలో ప్రభుత్వం పైన పోరాటాలు చేసి ఇది సాధ్యమా అని అనుకున్న ప్రభుత్వాలు గానీ ,మేధావులుగాని ఆశ్చర్యపోయేలా ఈనాడు కృష్ణా జలాలు రాయలసీమకు వస్తున్నాయంటే కామ్రేడ్ వి.కే ఆదినారాయణ రెడ్డి ఆలోచన విధానమే అందుకు నిదర్శనం. ముఖ్యంగా యాడికి కాలువకు కామ్రేడ్ వి కే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పంపాలని తీర్మానించారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, నీలూరు లక్ష్మయ్య సంజీవరెడ్డి నారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి పాపిరెడ్డి, జూటూరు బషీర్, గరిడి శివన్న రామయ్య వెంకటయ్య చౌడప్ప, ఎల్ అండ్ టి రసూల్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుళాయి రెడ్డి సిపిఐ యూత్ నాయకులు జూటూరు మహబూబ్ రబ్బాని నాయకులు వెంకటస్వామి నారాయణస్వామి కాలనీవాసులు వెంగమ నాయుడు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మిట్టకందాల గ్రామంలో కలుషితమైన నీటిని, వీధులను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్






పాములపాడు జులై 18 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని మిట్టకందాల గ్రామంలో కలిషితమైన నీటిని, వీధులను జిల్లా మలేరియా అధికారి- చంద్రశేఖర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్-కృష్ణారెడ్డి లు గ్రామ సర్పంచ్ చింతల. నారాయణ, వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కుళాయి నీటి నమూనాలను, గ్రామంలో కలుషితమైన ప్రదేశాలను పరిశీలించారు. మురికి నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో క్రిమి సంహారక మందును పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి-చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్- కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారు నీళ్ల ట్యాంకులను కనీసం 10, 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి, క్లోరినైజేషన్ చేయించాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని, మురికి కలవలలో ఉన్న మలినాలను తొలగించి, ఆ ప్రాంతాలలో దోమలు ఉత్పత్తి కాకుండా బ్లీచింగ్ పౌడర్ ను, వేస్ట్ ఆయిల్ ను చల్లించాలన్నారు. రాత్రి సమయాలలో వీధులలో పొగమందును కొట్టించాలన్నారు. గ్రామ ప్రజలకు నీళ్లను,మినరల్ వాటర్ ను కాచి చల్లార్చి తాగాలన్నారు. మనము త్రాగే నీళ్లలో క్లోరిన్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ విధంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వల్ల వచ్చే మలేరియా, డయేరియా, అతిసారా, డెంగ్యూ, బోదకాలు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఎవరికి ఎటువంటి ఆరోగ్య సమస్య తలెత్తిన మీ గ్రామంలోని సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లను సంప్రదించాలన్నారు. వారితో నయం కాకుంటే పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్- మల్లికార్జున, సూపర్వైజర్- మద్దయ్య, ఎమ్ఐ హెచ్పి- రత్నమ్మ, హెల్త్ అసిస్టెంట్లు పుల్లయ్య, శ్రీరాములు, గ్రామంలోని ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## యస్.ఆర్.బి.సి. కాలువకు నీటిని విడుదల చేసిన మంత్రి బీసీ. జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఎమ్మెల్యే బుడ్డా.రాజశేఖర్ రెడ్డి





పాములపాడు జులై 18 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని, బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి (యస్.ఆర్.బి.సి) శ్రీశైలం కుడి గట్టు ప్రధాన కాల్వకు 5000 వేల క్యూసెక్కుల నీటిని రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ ల మంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ.రాజశేఖర్ రెడ్డి లు జల హారతి ఇచ్చి, బటన్ నొక్కి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ ప్రతి చెరువులను, కుంటలను నీటితో నింపాలన్నదే సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొంత మేర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులందరికీ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇస్కాల గ్రామం దగ్గర ఉన్న భవనాశి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ మంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు నాయకులు ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి,ఎం.జాన్ బాబు, తదితరులు కలిసి వినతి పత్రం, బ్రిడ్జి ఎస్టిమేషన్ కాఫీ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో- డి.నాగజ్యోతి, ఆత్మకూరు డిఎస్పి-ఆర్.రామాంజి నాయక్, సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్- డి.ఖాజాబీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, మద్దూరు తిమ్మారెడ్డి, జూటూరు నాయిని మధు, పలచాని. మహేశ్వర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలి







### మెమో 57 అమలు పరచాలని గళం విప్పిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు

### మెమో 57 అమలు పరచాలి

### డీఎస్సీ 2003 ఫోరం ఉపాధ్యాయుల ధర్నా

### మద్దతు పలికిన దాదాపు అన్ని ఉపాధ్యాయ సంఘాలు





కర్నూలు ప్రతినిధి జూలై 18 యువతరం న్యూస్: డీఎస్సీ 2003 ఫోరం తరపున కర్నూలు జిల్లాలోని డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు శుక్రవారం నాడు ఉమ్మడి జిల్లా స్థాయి ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ధర్నాకు వందలాదిగా ఉపాధ్యాయులు తరలివచ్చారు. ఒకవైపు ఉదయం నుండి వర్షం పడుతున్న మొక్కవోని దీక్షతో అనేకమంది ఉపాధ్యాయులు ఈ ధర్నాకు ఉమ్మడి జిల్లాలోని నలుమూలల నుండి హాజరయ్యారు. అనేకమంది మహిళా ఉపాధ్యాయులు కూడా ఈ ధర్నాలో పాల్గొని తమకు పాత పెన్షన్ పునరుద్ధరించాలని గళం విప్పారు. ఈ ధర్నాకు దాదాపు అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఫ్యాప్టో నాయకులు తమ మద్దతును తెలియజేశారు. డీఎస్సీ 2003 ఫోరం కర్నూలు జిల్లా కన్వీనర్లు మజ్హర్ హుస్సేన్,వెంకటేశ్వర్లు,మంగళ లక్ష్మి తదితరులు తమది న్యాయమైన డిమాండ్ అని రాష్ట్రంలో సిపిఎస్ అమలు కాకముందే డీఎస్సీ 2003 నోటిఫికేషన్ వచ్చిందని, పరీక్షల నిర్వహణ మరియు ఫలితాల ప్రకటన కూడా జరిగిందని, ప్రభుత్వ మార్పు మరియు ఇతర టెక్నికల్ కారణముల వలన వారి నియామకాలు ఆలస్యంగా నిర్వహించి సిపిఎస్ లోకి నెట్టబడ్డారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు .ఇది ముమ్మాటికి న్యాయమైన డిమాండ్ అని 2003 డీఎస్సీ వారికి కచ్చితంగా పాత పెన్షన్ పునరుద్ధరించాలని ధర్నాకు మద్దతు పలికిన ఫ్యాప్టో నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 లో సిపిఎస్ అమలులోకి రాకముందు ఇచ్చినటువంటి నోటిఫికేషన్ ల ద్వారా ఎంపికైన ఉద్యోగులు ఇతర కారణాల వల్ల ఆలస్యంగా నియామకాలు జరిగినప్పటికీ వారికి పాత పెన్షన్ అమలు పరచాలని తెలుపుతుందని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా వివిధ రాష్ట్రాలలోని ఉద్యోగులకు కూడా మెమో 57ను అమలుపరచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా 2003 డిఎస్సి ఉపాధ్యాయులు పడుతున్న ఆవేదనను గుర్తించి కూటమి ప్రభుత్వం వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. తదుపరి ఉపాధ్యాయులు ధర్నా చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

## మాజీమంత్రి ఆర్కే రోజాపై అసభ్యకర వాక్యాలు చేసిన నగరి టిడిపి ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి

### వైయస్సార్సీపి ఐటి విభాగపు అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి

తుగ్గలి జులై 18 యువతరం న్యూస్: మాజీ మంత్రి ఆర్కే రోజాపై అసభ్యకరమైన వాక్యాలు చేసిన నగరి టిడిపి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవుడు, వైఎస్ఆర్సిపి పత్తికొండ నియోజకవర్గం ఐటి విభాగపు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి రోజా ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. టిడిపి నాయకులు వ్యక్తిగత విషయాలలో, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటని అన్నారు.



Yuvatharam News
యువతరం న్యూస్ The Voice of youth

శనివారం 19-07-2025

# శ్రీశైల మహా క్షేత్రంనందు గ్రామ దేవత అయిన శ్రీ అంకాలమ్మ వారికి విశేష పూజలు



శ్రీశైలం ప్రతినిధి జులై 18 యువతరం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రం నందు లోక కళ్యాణ కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాలమ్మ వారికి విశేష పూజలను నిర్వహించబడింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీ అంకాలమ్మవారికి విశేష పూజ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శ్రీ అంకల అమ్మవారికి విశేషాలు అభిషేక మరియు అర్చనలు మరియు పుష్పాలంకరణ కుంకుమార్చనలు జరుపబడతాయి. కాగా శ్రీశైలం క్షేత్రానికి గ్రామ దేవతగా చెప్పబడుతున్న అంకాలమ్మ ఆలయం ప్రధాన ఆలయానికి ఎదురుగా గల రహదారికి చివరిలో కుడివైపున ఉత్తరముకంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కలలే గ్రామదేవతలని దేవీ భాగవతంలో చెప్పబడింది. ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన హర్షద్వేయం చెబుతుంది. దైవ శక్తి సమాజంలో ఏదో కొన్ని వర్గాలకు పరిమితం కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని తెలియజేసే మన విశిష్ట సంస్కృతి యొక్క ఉదాత్త వైఖరికి తార్కానంగా ఈ గ్రామ దేవత ఆరాధన పేర్కొనవచ్చు. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులతో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి సర్ప రూపంలో చుట్టబడిన ధమరుకం ఉండగా ఎడమవైపున పాశుపత్ర త్రిశూలం ఉన్నాయి. కిరీటం మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కరుణాభరణాలను కంటాభరణాలను కలిగి ఉంటుంది. కాగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా శ్రీ మహాగణపతి పూజ నిర్వహిస్తారు .ఆ తర్వాత లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠిస్తారు. అనంతరం పంచామృతాభిషేకం హరిద్రోదకం కుంకుమవుతకం గందోదకం పుష్పోదకం విశేష అభిషేకం అర్చన పుష్పార్చన నిర్వహించబడతాయి. ఈ అంకాలమ్మ వారు చాలా శక్తివంతమైన దేవత అని జనాలు నమ్ముతారు. ఈమెకు కోపం వస్తే పశుసంపదకు వ్యాధులు వస్తాయని పంటలు సరిగ్గా పండవని వానలు సరిగ్గా కురువని జనం నమ్ముతారు. ఈమె ఆగ్రహానికి గురి అవ్వకుండా ఉండేందుకు ప్రజలు ఆషాడ మాసంలో శ్రీ అంకాలమ్మ కొలువు తీరుస్తారు. రజక వృత్తిలో ఉన్నవారు పూజారులుగా పూజలు చేస్తారు. గ్రామస్తులను చల్లగా చూస్తూ అంటువ్యాధుల నుండి రక్షిస్తూ పంట పొలాలను పచ్చగా ఉండేలా చేస్తూ గ్రామాన్ని భూత ప్రతాల నుండి రక్షిస్తూ గ్రామ పొలిమేరలలో సదా కాపు కాస్తుండే దేవత గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి వారు. అంకాలమ్మ పూజా విధానం తరతరాలుగా వస్తున్న గ్రామీణ సాంప్రదాయం. మాతృదేవతారాధనలలో సకల చరాచర సృష్టికి మూల కారకురాలు మాతృదేవత శ్రీ అంకాలమ్మ అని గ్రహించిన గ్రామస్తులు ఆమెను భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. పంచభూతాలు అనగా గాలి నీరు అగ్ని భూమి ఆకాశం కారణంగానే ఈ ప్రపంచం ఏర్పడినది. అందుకని ఈ పంచభూతాలకు ప్రతికలుగా ఐదుగురు అవతారాలుగా గల గ్రామదేవత శ్రీ అంకాలమ్మ తల్లి వెలసినది. "ఓం శ్రీం క్లీం యా దేవి సర్వభూతేషు, శాంత రూపేన సంశిష్టత నమస్తైసై నమస్త నమస్తె నమో నమః"

# జూలై 19 వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి

**బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి**

**నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి**

**తల్లికి వందనం ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి**

**హార్టికల్చర్ ప్లాంటేషన్ ను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు కలెక్టరేట్ జూలై 18 యువతరం న్యూస్: జూలై 19 వ తేదిన నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం థీమ్ తో నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర, పి 4 పాలసీ,తల్లికి వందనం, హౌసింగ్, ఉపాధి హామీ అమలు అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల జల, వాయు కాలుష్యంతో పర్యావరణానికి కలుగుతున్నహాని గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం కు సంబంధించి ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ట్రై సైకిల్ రిపేర్ లు ఉంటే చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ట్రై సైకిల్స్ చోట కొత్తవి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పి 4 కి సంబంధించి నిర్వహిస్తున్న గ్రామ సభల్లో బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి, అర్హులైన వారి తో తుది జాబితాను తయారు చేయాలని, అలాగే ఆ కుటుంబాలకు చేయూత అందించే మార్గదర్శులను కూడా గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి బంగారు కుటుంబానికి మార్గదర్శి ని గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి జూలై 21 నుండి ఆగస్టు 5 వ తేది వరకు బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారి అవసరాలపై సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత ఎంతవరకు వచ్చింది అని కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ను జూలై 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 11706 ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించగా 7964 ఇళ్లు పూర్తయ్యాయని 37 42 ఇల్లు ఇంకా పూర్తి కావాల్సిందని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్ లో 1796, పత్తికొండ డివిజన్ లో 1241, కర్నూలు డివిజన్ లో 705 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కావలసిందని ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ కింద ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు జమ చేసిన డబ్బును ఇళ్ల వాడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు మండలంలో 202 పెండింగ్ ఉన్నాయని, గత వారంలో ఒక్క ఇంటి నిర్మాణం మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ హౌసింగ్ ఏఈ పై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏ ఈ కి షో కాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ సబ్ డివిజన్ల లో పురోగతి చాలా వెనుకబడి ఉందని, సంబంధిత హౌసింగ్ డి ఈ లను వివరణ కోరాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. తల్లికి వందనం కు సంబంధించి వచ్చిన గ్రీవెన్స్ లో భూమి ఎక్కువగా ఉందని, లేని ఆస్తులు రావడం, కరెంట్ బిల్లు ఎక్కువగా ఉందని, ఇన్కమ్ టాక్స్ తదితర ఫిర్యాదులు వచ్చాయని, ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..భూమికి సంబంధించి 2783 అర్జీలు వచ్చాయని, అందులో ఇంకా 700 పెండింగ్ ఉన్నాయని, వాటిల్లో ఎక్కువ శాతం కర్నూలు అర్బన్ , రూరల్, కల్లూరు లో పెండింగ్ ఉన్నాయని, 3 రోజులలోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్ లను ఆదేశించారు. ఫోర్ వీలర్ కి సంబంధించిన గ్రీవెన్స్ లు 545 ఉన్నాయని, 301 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా ఇన్కమ్ టాక్స్ కి సంబంధించిన గ్రీవెన్స్ లను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. ఇప్పుడు మూడు నెలల పాటు వర్షాకాలం కాబట్టి తక్కువ మంది పనులకు వచ్చే అవకాశం ఉన్నందున, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి కుటుంబానికి 100 రోజులు దినాలు పని కల్పించడం, సగటు వేతనాన్ని అందించడం అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫామ్ పాండ్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.శానిటేషన్ అంశంలో కోసిగి మండలం దుడ్డి గ్రామంలో ఐవీఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అందుకు సంబంధించిన యాక్షన్ టేకెన్ నివేదికను ఇవ్వడంతో పాటు సంబంధిత పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా చిప్పగిరి మండలం బెల్డోన గ్రామంలో కూడా నెగటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అక్కడకు వెళ్ళి ఎంక్వైరీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడి, వెంకటరమణయ్య, డిఇఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విద్య వైజ్ఞాని శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ**




కర్నూలు విద్య జులై 18 యువతరం న్యూస్: పట్టణంలోని ఆగస్టు ఒకటి రెండు మూడవ తేదీలలో నంద్యాల జిల్లా స్థాయి విద్యా వైజ్ఞాన శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ ఉపాధ్యక్షులు కే.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు శుక్రవారం నాడు నంద్యాల జిల్లా స్థాయి విద్యా విజ్ఞాన శిక్షణ తరగతుల పాంప్లెట్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తి భగత్ సింగ్ వారసత్వంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్యయన పోరాట నినాదంతో 1970లో ఏర్పడింది. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలకై అలుపెరుగని పోరాటాలు పయనంలో పోరాడుతుందని వారు అన్నారు. 55 సంవత్సరాలు పూర్తి చేస్తుందని వారు అన్నారు. అందరికీ నాణ్యమైన విద్య ఉపాధి అందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం సృజనాత్మకత శక్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని విద్యార్థులు ఆగస్టు ఒకటి రెండు మూడో తేదీల్లో జరిగే నంద్యాల జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను విద్యార్థులందరూ కలిసి జయప్రదం చేయాలని వారు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా విద్య అందని ద్రాక్షగా మారిందని ప్రస్తుతం సమాజంలో ఎన్ని అసమానతలు అంతరాలు ఉన్నాయో అన్నిటిని నేటి విద్యారంగం కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని వారు అన్నారు. విద్యపై ప్రభుత్వాలు తమ బాధ్యతను మరిచి కార్పొరేట్లకు రెడ్ కార్పొరేట్ పరుస్తున్నారు అని వారు అన్నారు. వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాడుతూ ఉందని వారు తెలిపారు. విద్యార్థులందరికీ కలిసి జాతీయ విద్యా విధానంతో జరుగుతున్న విద్యా వ్యాపార చరిత్ర ధ్వంసం కేంద్ర ఆదిపత్యం పై తిరగబడాలని వారు హెచ్చరించారు. విద్య దాతల ఆశయాలకు ప్రతిరూపాలైన ఏడేడ్ విద్యాసంస్థలను ప్రైవేటు పరానికి రుచిగొల్పారు అని వారు. విద్యార్థులు రానున్న రోజుల్లో విద్యా సమస్యలపై పోరాటాలు చేయాలని ముందుండి మన హక్కులు మనం సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సాయి, ప్రశాంత్. నాయకులు దిలీప్ సుజాత నాగమ్మ వెంకట్ శివ తేజ ఫారుక్ లక్ష్మణ్ అక్రమ్ లక్ష్మీ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల భూసేకరణకు సంబంధించి రైతులకు పరిహారం పంపిణీ లో పెండింగ్ లేకుండా చూడాలి

**ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే**

కర్నూలు కలెక్టరేట్ జూలై 18 యువతరం న్యూస్: రోడ్ల భూసేకరణకు సంబంధించి రైతులకు పరిహారం పంపిణీ లో పెండింగ్ లేకుండా చూడాలని రవాణా,రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్ అండ్ బి, నేషనల్ హైవే రోడ్లు,ప్రాజెక్ట్ లకు సంబంధించిన భూ సేకరణ , రవాణా, ఆర్టీసీ అంశాలపై ఆర్ అండ్ బి, నేషనల్ హై వే, రెవెన్యూ, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో రవాణా,రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ఎచ్ 340, 340 సి, 150 సి , 40 నేషనల్ హైవేస్ రోడ్లు, ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని అధికారులను కోరారు. ఎన్ఎచ్ 150 సి కి సంబంధించి బసాపురం, దిన్నె దేవరపాడు గ్రామాలకు సంబంధించి భూమి సమస్యలు పెండింగ్ ఉన్నాయని, నేషనల్ హైవేస్ కు సంబంధించిన అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తెచ్చారు. వారంలోపు వీటిని పరిష్కరించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు. అలాగే కర్నూలు - దోర్నాల కు రోడ్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్లను కూడా వారంలోపు పరిష్కరించాలని కర్నూలు రూరల్ తహసీల్దార్ ఆదేశించారు. భూ సేకరణ పరిహారం పంపిణీ లో జాప్యం చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జ్యుడీషియల్ కోర్టుల్లో టాయిలెట్స్ నిర్మాణాలను ఆగస్టు లోపు పూర్తిచేయాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రహదారి నియమాలు పాటించేలా ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు. స్కూల్ బస్ ల ఫిట్ నెస్ పరిశీలించారా అని డిటిసి ని ఆరా తీశారు. బస్టాండ్లలో పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు ఆదేశించారు. టాయిలెట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సౌకర్యాలతో ఒక మోడల్ బస్ స్టేషన్ ను కూడా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15 వ తేదీ నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలతో జిల్లాకు సంబంధించిన నివేదికను ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ సమావేశంలో జాతీయ రహదారులకు సంబంధించిన నిర్మాణాలు భూసేకరణ తదితర అంశాలపై సవివరంగా సమీక్షించడం జరుగుతోందని తెలిపారు. జాతీయ రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో నివారణ చర్యల్లో భాగంగా దాదాపు రూ.2 కోట్ల కు పైగా సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ వంటి పనులు చేయించామని వివరించారు. రహదారి భద్రతా నియమాల పై కళాశాలల్లో, ఇతర ప్రాంతాల్లో అవగాహన కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్, ఎక్స్ట్రా ప్యాసింజర్ తదితర అంశాలకు సంబంధించి ఏప్రిల్ నుండి జూన్ 25 వరకు 717 కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హై వేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి, నేషనల్ హైవేస్, రోడ్లు భవనాలు, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



బుక్కరాయసముద్రం జులై 18 యువతరం న్యూస్: నార్పల మండలం పులుసులనూతల గ్రామానికి చెందిన మల్లికార్జున( 24) అనే యువకుడు బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లి గ్రామ సమీపంలో ఉరివేసుకొని ఆత్మహత్య. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బుక్కరాయసముద్రం పోలీసులు.

# రెడ్డిపల్లిలో ఉద్యానవన వ్యవసాయ పంటల ఎగుమతి దిగుమతుల కార్యక్రమం




బుక్కరాయసముద్రం జూలై 18 యువతరం న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఉద్యానవన వ్యవసాయ పంటల ఎగుమతి దిగుమతుల కార్యక్రమం నందు వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లోని అధునాతన సాంకేతిక పద్ధతులు, రకాలు గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అయినది. మొదటిగా కెవికె లోని డెమోలకు మరియు మెట్ట వ్యవసాయ పరిశోధనా స్థానం డెమో ప్లాట్లకు, క్షేత్ర సందర్శనకు జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయంలో యాంత్రీకరణ గురించి ప్రిన్సిపల్ సైంటిస్ట్ , ఆర్.ఎ.ఆర్.ఎస్, తిరుపతి డాక్టర్ సి రమణ శాస్త్రవేత్తలకు వివరించారు. కీటక విభాగం, తిరుపతి నుండి ప్రిన్సిపల్ సైంటిస్ట్ హెడ్,డాక్టర్ టి. మురళీకృష్ణ వ్యవసాయంలో అధునాతన పద్ధతుల ద్వారా సమగ్ర పురుగుల యాజమాన్యం గురించి వివరించారు. డాక్టర్. కె .మోహన్ విస్తరణ శాస్త్రవేత్త ఆర్ ఎ ఆర్ ఎస్ తిరుపతి ఆన్లైన్ పద్ధతుల ద్వారా మార్కెటింగ్ గురించి వివరించారు. డాక్టర్ ప్రశాంతి వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల్లోనూ విలువదారిత పదార్థాల గురించి శాస్త్రవేత్తలకు వివరించారు. ఉద్యానవన మరియు వ్యవసాయ పంటల ఎగుమతి దిగుమతుల గురించి పి .స్వామి బీడీమ్ ఏపీ ఈ డి ఏ హైదరాబాద్, శాస్త్రవేత్తలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా మెట్ట వ్యవసాయ పరిశోధనా స్థానం, రేకులకుంట, ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ విజయ శంకర్ బాబు వాతావరణ ఆధారిత సాంకేతిక పద్ధతుల గురించి ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో చేపట్టవలసిన అధునాతన సాంకేతిక పద్ధతుల గురించి శాస్త్రవేత్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ , డాక్టర్. ఎం. జాన్సన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, కె వి కె డాక్టర్ ఎస్ ఎన్ మల్లీశ్వరి మరియు శాస్త్రవేత్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రగతి పనులను వేగవంతం పూర్తి చేయాలి

**పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి**

**రూ.2.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**




కర్నూలు టౌన్ జులై 18 యువతరం న్యూస్: నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలో 6 వార్డుల్లో రూ.2.30 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు కమిషనర్ పి.విశ్వనాథ్తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎన్క్యాప్ నిధులతో 32, 35వ వార్డుల పరిధిలో చెన్నమ్మ సర్కిల్ నుండి ఏపిఐఐసి కార్యాలయం వరకు రూ.90 లక్షలతో రహదారి విస్తరణ, 36వ వార్డు వై.జంక్షన్ నుండి పెద్దపాడు వరకు రూ.25 లక్షలతో డివైడర్లలో పచ్చదనం పెంపు పనులకు, అలాగే సాధారణ నిధులతో 30వ వార్డులో సుంకులమ్మ ఆలయం నుండి హంద్రీ నది వరకు రూ.49.95 లక్షలతో డిస్పోజబుల్ డ్రైన్, 37వ వార్డు శరీన్ నగర్ నందు రూ.50 లక్షలతో సిసి డ్రైన్, 41వ వార్డు సిద్దార్థ హెూమ్ నందు రూ.15 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జయరాముడు, ఎంఈ లీల ప్రసాద్, డిఈఈ క్రిష్ణలత, ఏఈ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు కలెక్టరేట్ జూలై 18 యువతరం న్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆరా తీశారు. అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ విఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్టీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**





సింహాద్రిపురం జులై 18 యువతరం న్యూస్: సింహాద్రిపురం మండలం పరిధిలోని కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని లోమాడ గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు ఎ.సి.యం 5 శాతం ఇంటి లోపల పిచికారి చేయడమైనది. దోమల ఉత్పత్తి కేంద్రాలైన కాలువలు, నిల్వ నీటి గుంతలలో ఇంటి పరిసరాలలో ఉండే నీటి నిల్వలలో అబేట్ మందు పిచికారి చేయడం ద్వారా దోమల లార్వా నిర్మూలన చేపట్టారు.కాలువలలో నిలిచిన మట్టిని శుభ్రం చేసి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు.గ్రామ ప్రజలకు దోమకాటు ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే దోమల వ్యాప్తిని అడ్డుకోవచ్చు. ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రైడే' గా పాటించి, నీటి నిల్వలను తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఖాదర్ భాషా, హెల్త్ సూపర్ వైజర్ ఖలీల్ భాషా, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, యం.ఎల్.హెచ్.పి. రెడ్డమ్మ మరియు ఆశా కార్యకర్త గంగా భవాని, ప్రజలు పాల్గొన్నారు.

Yuvatharam News
యువతరం న్యూస్
The Voice of youth
శనివారం 19-07-2025

# అగాపే ఆశ్రమంలో అన్నదానం.



యాడికి జులై 18 యువతరం న్యూస్: యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కమలపాడు రాగుల కోటేశ్వర్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె పిన్నెపల్లి లో నివాసముంటున్న సాతి రెడ్డి రేణుక, అల్లుడు ఆనంద్ రెడ్డి, మనవడు నందీశ్వర్, మనవరాలు హరిణి వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం చేయాలని ఆశతో భోజనాలు సిద్ధపరిచి ఆశ్రమంలోని వారందరికీ అన్నదానం చేశారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గండికోట వైష్ణవి హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి

ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి కార్యక్రమం చేపట్టారు.



జమ్మలమడుగు జులై 18 యువతరం న్యూస్: గండికోటలో జరిగిన వైష్ణవి హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీ. యం ఓబులేసు యాదవ్, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక సీమ కన్వీనర్ కారు ఆంజనేయులు, బీఎస్ పి జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, రాయలసీమ ఎస్సీ ఎస్టీ ఉమెన్ రైట్స్ కన్వీనర్ జే. వి. రమణ, సీపీఐఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య, ఎం ఆర్ పి జాతీయ అధ్యక్షులు సంగటి మనోహర్, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యస్. రామాంజనేయులు, యస్. సుబ్బరాజు, హేతువాద సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి ఆర్ వి ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ అంజి,అల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, పి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి నాగరాజు, ఐసా జిల్లా కార్యదర్శి ప్రసన్న,లాయన్ ఎన్ సి యాదవ్, లోకసత్తా పార్టీ అధ్యక్షులు దేవర కృష్ణ, రసూల్,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ ..కడప జిల్లా గండికోట పర్యాటక కేంద్రంలో గత ఐదు రోజుల క్రితం ఇంటర్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి మర్డర్ పై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటివరకు ఈ ఘటన పైన పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టలని పోస్టుమార్టం రిపోర్టు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు ఘటన జరిగే ఐదు రోజులు పూర్తయిన ఇప్పటివరకు వాస్తవాలను ప్రకటించకపోవడంలో రాజకీయ జోక్యం ఏమైనా ఉందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అనేక ఘటనల చోటుచేసుకున్నాయని మండిపడ్డారు హోంమంత్రి ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి దోషులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు వైష్ణవి మర్డర్ పై పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు.

# కవిత చెమట చుక్క చైతన్యం




జూలై 18 యువతరం న్యూస్: మట్టి హృదయం పై చిగురు వెలుగుల్ని వెలిగించడానికి భుజాన నాగలి తోచెమటతో స్వాగతం పలుకుతున్నాడు రైతు/ ఉదయించే సూర్య కాంతి రైతు చెమటలో చిగురిస్తోంది కొత్త అందాలతో/ పంట కోసం తపించిన రైతు గుండె స్పందన మట్టి గంధంగుబాలింపు/ఎంతు శరీరం నిండాఅకాల వర్షాలు పంట నష్టం కాలం గాయాలమరకలే పడిన పంట వాన నీటిల మొలకలై పోతే శ్రమ నిర్వీర్యం అవుతుంటే అణువణువున ఆకలి కన్నీళ్లు మట్టి మీద మరో బాధలు సమాధి /మట్టి గుండె నిండా నాగలి గాయాలు చిగురు నవ్వుల పూల వసంతం కోసం మట్టి కనురెప్పల మధ్య అనుబంధాల అందమైన జాబిలి ఆకుమడీ/ చినుకులతో తడిసిన మట్టి వాసనతో మళ్ళీ మళ్ళీ మొలకెత్తిన పచ్చని మొక్కల జాతర కాలానికి ఆనందాల వెల్లువ /కాలానికి పదును పెట్టిన రాగాలా పూల సంబరాలు/చెమట నీటిలో తొంగి చూస్తే రైతు ముఖం కనిపిస్తుంది/చెమట పరిమళం కళ్ళతో ఆకలి జ్ఞాపకాలను చిరిగిన పంచ మీదఆరే సుకుంటున్నాడు శ్రమజీవి క్షణక్షణం/నాగలితో తొలకరిలో దున్నిన రైతు మట్టి లోనివిత్తనాలు మీద పరుగు తీస్తున్నాడు ఆశగా పంట ఇంటికి వస్తుందని/కాలం ఎన్ని ఎన్ని పరీక్షలు పెట్టినా ఓర్పుతో చెమటలో కరిగిపోతున్నాడు శ్రామికుడు మట్టి రెప్పల వెనక చెమట చిగురు ఆకాశం నిరంతరంవెలుగు తూనే ఉంటుంది క్షణక్షణం అనుక్షణం/కురిసే మేఘంలో కొత్త కొత్త ఆలోచనల చిగురు పందిరిపొలంలో చెమటను మొక్కలకు అందిస్తాడు చెమట వీరుడు/మట్టి గుండెలోసూర్యుడు ఉదయించిన క్షణం చిగురుబాటతో ఆనందంగా పూసిన సుందర నందన వనం/పండిన పంట రైతు ఇంటికి చేరినప్పుడు మట్టి పుట్టినరోజు/ఆనందాల హరివిల్లు జాబిల్లిలా విరబూసిన రోజు/డాక్టర్ నల్లా నరసింహమూర్తిసీనియర్ తెలుగు లెక్చరర్శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపక సంఘం గౌరవ ఉపాధ్యక్షులు

# ఈనెల 19న జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

"ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో జూలై 18 యువతరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 19న మూడవ శనివారం జిల్లావ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి.. జిల్లాను ప్లాస్టిక్ రహితం, చెత్త రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శు క్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లా డివిజన్ మండల గ్రామస్థాయిలలో పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈనెల మూడవ శనివారం అంశం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రజలలో అవగాహన పెంచాలి. ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో, మున్సిపాలిటీలు, పంచాయితీలలో ప్లాస్టిక్ కాలుష్యం పై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి అన్ని శాఖలు సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు




కర్నూలు రూరల్ జులై 18 యువతరం న్యూస్: ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సిబిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ ను అమలు చేయాలని డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరమ్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెమో నెంబర్ 57 అమలు చేయాలని , తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించాలన్నారు. డీఎస్సీ 2003 ద్వారా ఎంపికైన 9140 మంది ఉపాధ్యాయుల సమస్యను సునిశితంగా పరిశీలించి న్యాయం చేయాలన్నారు. 2003లో నోటిఫికేషన్ వేశారని, 2004లో రాత పరీక్ష ఫలితాలను వెల్లడించారని, 2005లో పోస్టింగులు ఇచ్చారని , ప్రభుత్వం చేసిన కాలయాపన వల్ల 18 నెలలు సర్వీసు కోల్పోయామని, అంతేకాకుండా అతి ముఖ్యమైన పాత పెన్షన్ విధానాన్ని కోల్పోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డీఎస్సీ 2003 అభ్యర్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు చేయవలసి వస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ మెమో 57 ను అనుసరించి అర్హత గల ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాతి పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు బాల తిమ్మారెడ్డి , షేక్ మెహరాజ్, జాన్సన్ , శాంతకుమారి, అలీ ఖాన్, వరలక్ష్మి, సుభాన్ , లక్ష్మి, నూర్ అహ్మద్, రాధ, మజార్, గీత, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు రహిత సమాజం నిర్మిద్దాం












పట్టణ సీఐ చాంద్ బాషా

యువతుల మత్తు అలవాటుతో రేపటి తల్లుల భవిష్యత్ ప్రశ్నార్థకం డాక్టర్ సుకన్య

మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు ప్రముఖ వ్యాఖ్యాత నాగేశ్వర్ రెడ్డి

పులివెందుల జులై 18 యువతరం న్యూస్: మత్తు రహిత సమాజ నిర్మాణానికి మనందరం కలిసికట్టుగా కృషి చేయవలసిన అవసరం ఉందని పట్టణ సీఐ చాంద్ బాషా పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని లకు మాదక ద్రవ్యాల నిర్మూలన పై శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో పట్టణ సీఐ చాంద్ బాషా మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజం లో స్నేహం మాటున సరదాగా మత్తు అలవాటుతో నేటి యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది అని ఇలాంటి తరుణం లో మనందరం కలిసికట్టుగా మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ.. ఈ తరం కొంతమంది యువతులు మత్తు పదార్థాల అలవాటు కారణం గా రేపటి తల్లులు అయ్యే సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని, ఈ మత్తు పదార్థాలు అలవాటు ఉన్న వారి ఆరోగ్యం క్షీణించడం తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా వెనుక బాటు పడటం తో పాటు సమాజం లో గౌరవం కోల్పోవడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం లో గౌరవం గా ఉండాలంటే ప్రతి కుటుంబం లోనూ ఆరోగ్యం గా ఆనందం తో ఉండాలంటే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు అని అలాగే తోటి వారికి మత్తు పదార్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాల నారాయణ, ఉమెన్స్ సెల్ కో. ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ లిఖిత, సృజన,సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు

# జూలై 19 వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి







బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి

నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

తల్లికి వందనం ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

హార్టికల్చర్ ప్లాంటేషన్ ను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్ జూలై 18 యువతరం న్యూస్: జూలై 19 వ తేదిన నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం థీమ్ తో నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర, పి 4 పాలసీ,తల్లికి వందనం, హౌసింగ్, ఉపాధి హామీ అమలు అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల జల,వాయు కాలుష్యంతో పర్యావరణానికి కలుగుతున్నహాని గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం కు సంబంధించి ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ట్రై సైకిల్ రిపేర్ లు ఉంటే చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ట్రై సైకిల్స్ చోట కొత్తవి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పి 4 కి సంబంధించి నిర్వహిస్తున్న గ్రామ సభల్లో బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి, అర్హులైన వారి తో తుది జాబితాను తయారు చేయాలని, అలాగే ఆ కుటుంబాలకు చేయూత అందించే మార్గదర్శులను కూడా గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి బంగారు కుటుంబానికి మార్గదర్శి ని గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి జూలై 21 నుండి ఆగస్టు 5 వ తేది వరకు బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారి అవసరాలపై సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత ఎంతవరకు వచ్చింది అని కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ను జూలై 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 11706 ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించగా 7964 ఇళ్లు పూర్తయ్యాయని 37 42 ఇల్లు ఇంకా పూర్తి కావాల్సిందని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్ లో 1796, పత్తికొండ డివిజన్ లో 1241, కర్నూలు డివిజన్ లో 705 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కావలసిందని ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ కింద ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు జమ చేసిన డబ్బును ఇళ్ల వాడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు మండలంలో 202 పెండింగ్ ఉన్నాయని, గత వారంలో ఒక్క ఇంటి నిర్మాణం మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ హౌసింగ్ ఏఈ పై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏ ఈ కి షో కాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ సబ్ డివిజన్ల లో పురోగతి చాలా వెనుకబడి ఉందని, సంబంధిత హౌసింగ్ డి ఈ లను వివరణ కోరాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు.తల్లికి వందనం కు సంబంధించి వచ్చిన గ్రీవెన్స్ లో భూమి ఎక్కువగా ఉందని, లేని ఆస్తులు రావడం, కరెంట్ బిల్లు ఎక్కువగా ఉందని, ఇన్కమ్ టాక్స్ తదితర ఫిర్యాదులు వచ్చాయని, ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూమికి సంబంధించి 2783 అర్జీలు వచ్చాయని, అందులో ఇంకా 700 పెండింగ్ ఉన్నాయని, వాటిల్లో ఎక్కువ శాతం కర్నూలు అర్బన్ , రూరల్, కల్లూరు లో పెండింగ్ ఉన్నాయని, 3 రోజులలోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్ లను ఆదేశించారు. ఫోర్ వీలర్ కి సంబంధించిన గ్రీవెన్స్ లు 545 ఉన్నాయని, 301 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా ఇన్కమ్ టాక్స్ కి సంబంధించిన గ్రీవెన్స్ లను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.. ఇప్పుడు మూడు నెలల పాటు వర్షాకాలం కాబట్టి తక్కువ మంది పనులకు వచ్చే అవకాశం ఉన్నందున, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు దినాలు పని కల్పించడం, సగటు వేతనాన్ని అందించడం అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫామ్ పాండ్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.శానిటేషన్ అంశంలో కోసిగి మండలం దుద్ది గ్రామంలో ఐవీఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అందుకు సంబంధించిన యాక్షన్ టేకెన్ నివేదికను ఇవ్వడంతో పాటు సంబంధిత పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా చిప్పగిరి మండలం బెల్డోన గ్రామంలో కూడా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అక్కడకు వెళ్ళి ఎంక్వైరీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడి, వెంకటరమణయ్య, డిఇఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు డి పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు

సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్






బద్వేలు ప్రతినిధి జులై 18 యువతరం న్యూస్: బ్రహ్మంగారి మఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అధికమవుతున్నాయని దీంతో ఏ సమయమైనా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో మందుబాబులు పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులను భక్తులను సైతం ఇబ్బంది పెట్టే మందుబాబులు ఉన్నారని రోడ్ల మీద పడిపోవడం, గుడిలో పడిపోవడం వంటి జరుగుతున్నాయని వారన్నారు. కొంతమంది మచ్చలవిడిగా తాగి వచ్చేటువంటి యాత్రికులను నోటికి వచ్చినట్లు తిడుతూ వారిని బాధపెడుతున్నారని వారన్నారు. ఈ విషయాన్ని కూడా ఎక్సైంజ్ అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోకపోవడం దారుణమని వారన్నారు. పుణ్యక్షేత్రంలో మద్యం అమ్మకాలు నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ ఐదు రోడ్ల కుడలి లోనే బెల్ట్ షాపు లను పెట్టుకోవడానికి మండల, స్థానిక నాయకుల అండదండలతో అనుమతితోనే ఇష్టానుసారంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు, బెల్ట్ షాపులకు కూత వేటు దూరంలోనే గర్ల్స్ హై స్కూల్, ప్రవేట్ స్కూల్ ఉన్నాయని అంతే కాకుండా అమ్మవారి శాల కూడా ఉందని ఇదే రోడ్డుపైన విద్యార్థులు స్కూల్ కి వెళ్తారని, చిన్న పిల్లలను పిలుచుకుని పేరెంట్స్ వస్తారని, విద్యార్థులకు, మహిళలకు మందు బాబుల నుండి రక్షణ కరువయ్యే ప్రమాదం ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో లేకుండా చేయాలని ఇందుకు ఎక్సైంజ్, మరియు పోలీసు వారు కఠినచర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు గత ప్రభుత్వ హయంలో ప్రస్తుత ఎంపిపి వీరనారాయణ రెడ్డి దేవాలయానికి దగ్గరలో ఉన్నటువంటి చికెన్ షాప్ లని కూడా దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంచారని అలాంటిది ఇప్పుడు బెల్ట్ షాపులు బ్రహ్మంగారి దర్శనం నిమిత్తం వచ్చిన భక్తులకు బస్సు దిగగానే పుట్టగొడుగుల్లా వ్యాపించి ఉన్నాయని తక్షణమే వీటిని అరికట్టాలని లేని పక్షంలో బ్రహ్మంగారిమఠం ప్రజలందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోవింద్, హరి, సుబ్బమ్మ, అజయ్ లు పాల్గొన్నారు.

# అమ్మాయి శరీరంపై కమిలిన గాయాలు

పగిలిన లివర్

హత్య కేసులో వీడని చిక్కుముడులు

గండికోట విద్యార్థిని హత్య కేసులో పోలీసుల దర్యాప్తు మరింత వేగవంతం

శతవిధాలా ప్రయత్నిస్తున్నా కొలిక్కి రాని కేసు విచారణ



బద్వేలు ప్రతినిధి జులై 18 యువతరం న్యూస్: జమ్మలమడుగు మండలం గండికోటలో హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని కేసును ఛేదించడానికి పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించడానికి గండికోటలో హత్య జరిగిన ప్రాంతానికి గురువారం మరోసారి పోలీసు బృందం వెళ్లి ఆధారాల సేకరణలో నిమగ్నమైంది. బుధవారం గండికోటకు వచ్చిన కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఒక ఆధారం లభించిందనీ సాయంత్రానికి కేసు ఛేదిస్తామని చెప్పినా దాని నిర్ధారణ కోసం ఇప్పటికి కూడా పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. సీసీటీవీ దృశ్యాలను మరోసారి అధ్యయనం చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, పోస్టుమార్టం నివేదికను దగ్గర పెట్టుకొని పలువురు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే 60 మందికి పైగా అనుమానితులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. యువకుడు లోకేశ్?ను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరోసారి అతని ద్వారా వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. హత్యలో అతని ప్రమేయం లేకపోయినా అతని అల్లరి గ్యాంగ్ ఏమైనా ఈ ఘాతుకానికి పాల్పడిందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. పరువు కోసం అమ్మాయి కుటుంబ సభ్యులు ఏమైనా హత్య చేశారని కోణంలో కూడా వారి కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తున్నారు. ఇవి కాకుండా మూడో కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. గండికోటకు ఈనెల 14వ తేదీన పర్యాటకులు ఎవరెవరు వచ్చారు అనే దాని పైన వివరాల సేకరించి అనుమానితుల్ని ప్రశ్నిస్తున్నారు. చిన్న ఆధారం లభించినా దాన్ని నిర్ధారించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కేసు కొలిక్కి తీసుకురావడానికి మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ కేసును ఛేదించడానికి సాంకేతిక బృందం నిరంతరం శ్రమిస్తోందని పోలీసు వర్గాలు అంటున్నాయి. గండికోటలో ప్రైవేటు గదులు అద్దెకిచ్చే యజమానులు కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు. జమ్మలమడుగు మండలం గండికోటలో ఈ నెల 14వ తేదీన ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైంది. అప్పటి నుంచి అనుమానితులు, బాధితులను పోలీసులు పలుమార్లు విచారిస్తున్నారు. అయినా ఈ ఘాతుకానికి కారణాలు తెలియడం లేదు. ఈ కేసులో చిక్కుముడులు విప్పేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఓ కొలిక్కి రావడం లేదు. యువతి సోదరుడిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని విచారించారు. అదే రోజు గండికోట వెళ్లిన అతని ఫోన్ కాల్ డేటాను సైతం విశ్లేషిస్తున్నారు. లోకేశ్ అనే యువకుడు విద్యార్థినితో బైక్?పై గండికోటకు వెళ్లిన సమయాన్ని కాలేజీ యాజమాన్యం నుంచి ఆమె సోదరుడు తెలుసుకున్నారు. యువతి సోదరుడు వస్తున్నారనే అనుమానంతో లోకేశ్ యువతిని వదిలేసి బైక్?పై ఒంటరిగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు విద్యార్థిని సోదరుడు అక్కడికి వచ్చారు. పదిహేను నిమిషాల పాటు ఉండి గండికోటలోనే ఉండి, లోకేశ్ అక్కడ లేదని తెలుసుకుని వెనుదిరిగినట్లు చెప్తున్నారు. గండికోటలో 12 గంటల వరకు బతికే ఉన్న విద్యార్థిని, ఆ తర్వాత ఎలా హత్యకు గురైందని పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహంపై కమిలిన గాయాలు: ఇంటర్మీడియట్ విద్యార్థిని పోస్టుమార్టం రిపోర్టులో పలు విస్తుగొలిపే అంశాలు వెలుగుచూశాయి. పోలీసులకు యువతి మృతదేహం లభ్యమైనప్పుడు ఆమె ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవు. శరీరంపై పలుచోట్ల, భుజంపై రెండుచోట్ల పెద్దగా కమిలిన గాయాలున్నాయి. ముక్కు పగిలిపోయి, అరికాళ్లు కమిలిపోయి ఉన్నాయి. కాలేయం పగిలిపోయిందని రిపోర్టులో తేలింది. నిందితులు పిడిగుద్దులు కురిపించి, రాళ్లు, కర్రలతో దాడి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

యువతరం న్యూస్ The Voice of youth
శనివారం 19-07-2025



# అంగరంగ వైభవంగా చిన్నారి యశ్విన్ తేజ్ జన్మదిన వేడుకలు
















వెల్దుర్తి జులై 18 యువతరం న్యూస్: వెల్దుర్తి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అశోక్, మమత దంపతుల కుమారుడు చిన్నారి యశ్విన్ తేజ్ మొదటి సంవత్సరం జన్మదిన వేడుకలు వి సి ఎన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు వెల్దుర్తి మరియు క్రిష్ణగిరి తో పాటు ఇతర జిల్లాల మండలాల నాయకులు అధికారులు, పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. చిన్నారి యశ్విన్ తేజ్ ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగింది.















# కర్నూలు టౌన్ లో ఈవ్ టీజింగ్ కు పాల్పడిన 64 మంది ఆకతాయిలకు కౌన్సిలింగ్

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు**

**ఆకతాయి విద్యార్ధులను పోలీసుస్టేషన్ లకు పిలిపించి తల్లిదండ్రుల సమక్షంలో పోలీసుల కౌన్సిలింగ్**

**యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు**







కర్నూలు క్రైమ్ జులై 18 యువతరం న్యూస్: కర్నూలు టౌన్ లో మహిళలు, విద్యార్థుల పట్ల ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటివరకు 64 మందికి కౌన్సిలింగ్ చేశారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. కర్నూల్ డిఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ లో సిఐ లు ఓ. మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి లు ఆధ్వర్యంలో 11 మఫ్టీ పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను ఏర్పాటు చేశారు. ఎవరైనా ఆకతాయిలు అసభ్య ప్రవర్తనతో ఈవ్ టీజింగ్ కు పాల్పడినట్లయితే, అట్టి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ చేస్తున్నారు. కర్నూలు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్స్, షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్, తదితర పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ మఫ్టీ పోలీస్ బృందాలు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజర్స్ ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఉమెన్ హాస్టల్స్, కళాశాలలు, పాఠశాలల బాలికల వసతి గృహాలలో విద్యార్థినిలకు అవగాహన చేస్తున్నారు. యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంతో యాంటి ఈవ్ టీజింగ్ బీట్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఎక్కడైనా మహిళలకు, విద్యార్థినిలకు సమస్యలు ఉన్నట్లయితే డయల్ 112 కి కాల్ చేసి నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి ఎస్ఒఎస్ యాప్ లేదా శక్తి వాట్సప్ 7993485111 నెంబర్ కి మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.పోలీసుల కౌన్సిలింగ్ చేసిన తర్వాత కూడా మరల ఈవ్ టీజింగ్ లకు పాల్పడినట్లయితే ఆకతాయి విద్యార్థుల పై కేసులు నమోదు అయితే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. ఇళ్ళ వద్ద తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రవర్తన పట్ల గమనిస్తూ ఉండాలన్నారు. కళాశాలలు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సిఓటిపిఏ. యాక్టు ప్రకారం విద్యాసంస్థల వద్ద 100 గజాల దూరంలో టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, కైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని ఎవరైనా అమ్ముతున్నట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# వైఎస్ఆర్సిపి బిసి సెల్ రాష్ట్ర సెక్రెటరీగా లాల్ స్వామి

**వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేస్తా లాల్ స్వామి**



బండి ఆత్మకూరు జులై 18 యువతరం న్యూస్: మండలంలోని ఏ కోడూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు సిహెచ్ లాల్ స్వామి బీసీ సెల్ రాష్ట్రసెక్రటరీగాఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర సెక్రటరీ పదవి అప్పజెప్పినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, సమన్వయకర్త భువనేశ్వర రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదరికాన్ని రూపుమాపేందుకే పి-4

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు గృహోపకరణాలు పంపిణీ**

**పేదరికంపై యుద్ధం చేసి బంగారు కుటుంబాలను ఆదుకోవాలి**

**మహిళలు కుటుంబ సంపాదనపై దృష్టి పెట్టాలి**

**చెంచుగూడెంలో ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**






బండిఆత్మకూరు జూలై 18 యువతరం న్యూస్: ప్రభుత్వం పేదరికాన్ని రూపుమాపేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా పి-4, కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పేర్కొన్నారు. మండలంలోని జి సి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నెమళ్లకుంట చెంచు కాలనీని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలకు రెడ్ క్రాస్, ఐటిడిఏ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి గృహోపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4, కార్యక్రమాన్ని నంద్యాల జిల్లాలో వందశాతం విజయవంతం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని,రాబోయే రోజులలో పేదరికపై యుద్ధం చేసి బంగారు కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవడం జరగాలని ఇందుకు సంబంధించి జిల్లాలోని ధనవంతులందరూ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని చెంచుగూడెంలోని ప్రతి మహిళ తమ కుటుంబం చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు చూసి కుటుంబ సంపాదనపై దృష్టి సారించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు చెంచుగూడెం గ్రామస్తులకు గృహపకరణాలు అందించడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నెమళ్లకుంట గూడెంలో దాదాపు 60 కుటుంబాలకు గృహోపకరణాల వస్తువులు, దోమతెరలు, దుప్పట్లు, తార్పలీన్లు పంపిణీ చేశారు.చెంచుగూడెం గ్రామస్తులు ఏమి కావాలో తమకు తెలియజేసినట్లయితే వీలైనంత వరకు అవి ఇచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు. రెడ్ క్రాస్ వారి సహకారంతో వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి చెంచుగూడెం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి, కేసీ కెనాల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ మనోహర్ చౌదరి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి, తహసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో రామకృష్ణ వేణి,శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కే.వెంకట శివప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ ముమ్మడి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ కంచర్ల చిన్నాలింగారెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు ఇలాంటివి ధరించకూడదు.. ఎందుకో తెలుసా?




ఫ్యాషన్ కోసం మాత్రమే కాకుండా, సౌకర్యం, భద్రత కోసం కూడా విమానంలో సరైన దుస్తులను ధరించడం చాలా ముఖ్యం. విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోండి. ఇలాంటివి వేసుకుంటే ప్రయాణంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కదలికలో సమస్యలను.. ఈ రోజుల్లో చాలా మంది సుదూర ప్రయాణాల కోసం విమానంలో ప్రయాణిస్తారు. కొంతమంది ఇప్పటికే విమానంలో ప్రయాణించి ఉండవచ్చు. కొందరు మొదటిసారి ప్రయాణం చేస్తుంటారు. మీరు కూడా విమానంలో ప్రయాణించాలని ప్లాన్ చేస్తుంటే, మీ విమాన ప్రయాణంలో మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వస్తువులను ధరించడం సర్వసాధారణం. కానీ విమానంలో భద్రతా నియమాల ప్రకారం, అవి కొన్నిసార్లు సరైనవి కావు. విమానంలో ప్రయాణించేటప్పుడు ఈ ప్రయాణం సాధారణ ప్రయాణం కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. విమానం లోపల వాతావరణం చాలా నియంత్రిస్తారు. కానీ దానిలో కూడా కొన్ని సవాళ్లు ఉన్నాయి. అక్కడ గాలిలో తేమ తక్కువగా ఉన్నట్లుగా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అలాగే సీటింగ్ స్థలం కూడా పరిమితంగా ఉంటుంది. అందువల్ల ఫ్యాషన్ కోసం మాత్రమే కాకుండా, సౌకర్యం, భద్రత కోసం కూడా విమానంలో సరైన దుస్తులను ధరించడం చాలా ముఖ్యం. విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోండి.

### ఏ వస్తువులను ధరించకూడదు?

విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు చాలా బిగుతుగా లేదా మెరిసే దుస్తులను ధరించకూడదు. ఇది ప్రయాణంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కదలికలో సమస్యలను కలిగిస్తుంది. దీనితో పాటు, విమానంలో ప్రయాణించేటప్పుడు ఫ్లిప్-ఫ్లాప్స్, చెప్పులు లేదా హైహీల్స్ ధరించడం సరైనది కాదు. ఇవి అత్యవసర పరిస్థితుల్లో మీరు వేగంగా నడవకుండా లేదా పరిగెత్తకుండా నిరోధించవచ్చు. పాదాలకు సరైన రక్షణను అందించవు. కొన్నిసార్లు విమాన ప్రయాణంలో పాదాలు ఉబ్బుతాయి. అందుకే బిగుతుగా ఉండే బూట్లు ధరించకుండా ఉండండి. దుస్తులు, బూట్లు కాకుండా విమానంలో ప్రయాణించేటప్పుడు ఉపకరణాలు ధరించకుండా ఉండండి. ఇవి విమానాశ్రయ భద్రతలో సమస్యలను కలిగిస్తాయి. అలాగే విమాన ప్రయాణంలో కూడా తప్పిపోవచ్చు.

### విమానంలో ఏమి ధరించాలి?

విమానంలో ప్రయాణించేటప్పుడు సహజ బట్టతో తయారు చేసిన దుస్తులను ధరించండి. కాటన్, మెరినో ఉన్ని లేదా మోడల్ వంటివి. ఈ దుస్తులు చర్మానికి మంచివి, సౌకర్యవంతంగా ఉంటాయి. దీనితో పాటు విమానంలో ప్రయాణించేటప్పుడు పూర్తి దుస్తులు ధరించండి. ఇది మీ చర్మాన్ని వేడి వస్తువుల నుండి లేదా ఏదైనా అధిక ఉష్ణోగ్రత, స్థాయి నుండి సురక్షితంగా ఉంచుతుంది. అలాగే, లేయర్‌లలో ఉన్న బట్టలు తేలికపాటి లోపలి దుస్తులు, ఆపై వెచ్చని పొర, పైన తేలికపాటి జాకెట్ లేదా స్వెటర్ ధరించండి. దీనితో, ఉష్ణోగ్రత మారినప్పుడు మీరు సులభంగా మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోవచ్చు. మహిళలు ముఖ్యంగా విమాన ప్రయాణంలో స్కార్ఫ్ లేదా శాలువా తీసుకెళ్లాలి. మీరు దానిని దుప్పటిగా లేదా ప్రైవసీ కోసం ఉపయోగించవచ్చు. ఇవన్నీ కాకుండా కంప్రెషన్ సాక్స్ ధరించండి. మీ విమాన ప్రయాణం 3-4 గంటల కంటే ఎక్కువ ఉంటే లేదా మీకు ఏదైనా రక్త ప్రసరణ సమస్య ఉంటే ఈ సాక్స్, స్లిప్-ఆన్ షూస్ లేదా స్నీకర్స్ ధరించడం ఉత్తమం. ఇవి పాదాల వాపు, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీరు తేలికైన, సౌకర్యవంతమైన, పొరలుగా ఉన్న దుస్తులు ధరిస్తే ప్రయాణంలో మీరు మంచి అనుభూతి చెందడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో కూడా మీరు సురక్షితంగా ఉంటారని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# ఒక హగ్ చేసే మ్యాజిక్ మీరు ఊహించలేరు..!

## ఆరోగ్యం, ఆనందం రెండూ మీ సొంతం అవుతాయి..!



ఒక్క ప్రేమతో కూడిన హగ్.. మానసిక, శారీరక ఆరోగ్యానికి నిజంగా మెడిసిన్ లా పనిచేస్తుంది. ఇది కేవలం ప్రేమను చూపడం మాత్రమే కాదు.. మన హార్మోన్ లను స్టిములేట్ చేసి స్ట్రెస్, బీపీ తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. హగ్ ద్వారా హెల్త్ ఎలా మెరుగుపడుతుందో.. ఆ అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఒక నార్మల్ హగ్.. ఇది కేవలం ప్రేమను చూపే మార్గం మాత్రమే కాదు.. బాడీని, మైండ్‌ను హెల్దీగా ఉంచే ఒక పవర్‌ఫుల్ టూల్ కూడా. లవ్డ్ వన్‌ని నిమిషాలపాటు హత్తుకున్నప్పుడు.. బాడీలో బోలెడు హార్మోన్లు రిలీజ్ అవుతాయి. వీటి వల్ల మన ఫిజికల్, మెంటల్ హెల్త్ సూపర్ స్ట్రాంగ్ గా మారుతుంది. ముఖ్యంగా మన లవ్డ్ వన్‌ని నిమిషాలపాటు హత్తుకున్నప్పుడు ఈ బెనిఫిట్స్ క్లియర్‌గా కనిపిస్తాయి.

### హార్ట్ బీట్ కంట్రోల్

మన ప్రియమైన వ్యక్తిని హత్తుకున్నప్పుడు.. బాడీలో వేగస్ నర్వ్ యాక్టివ్ అవుతుంది. దీని ఎఫెక్ట్ తో హార్ట్ బీట్ స్లో అవుతుంది. బాడీ ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల బ్లడ్ ప్రెషర్ స్టేబుల్ గా ఉంటుంది. ఎక్కువ స్ట్రెస్ ఫీల్ అయ్యేవాళ్లకి ఇది ఒక నాచురల్ రిలీఫ్ లా పనిచేస్తుంది.

### లవ్ హార్మోన్

హగ్ చేసుకున్న కొన్ని క్షణాలకే బాడీ ఆక్సిటోసిన్ అనే హార్మోన్‌ను రిలీజ్ చేస్తుంది. ఇది మనలో నమ్మకాన్ని, బంధాన్ని పెంచేలా పనిచేస్తుంది. ఎందుకంటే ప్రేమ, అటాచ్‌మెంట్ డీప్‌గా స్ట్రాంగ్ అవ్వడానికి ఆక్సిటోసిన్ చాలా అవసరం. అందుకే హగ్ తర్వాత మనలో సంతోషం, ప్రశాంతత వెల్లివిరుస్తుంది.

### స్ట్రెస్‌ను తగ్గించడంలో సపోర్ట్

హగ్‌తో గుండెల్లో శాంతి కలిగితే.. మన బాడీలోని కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ లెవెల్ తగ్గుతుంది. కష్టపడి గడిపిన రోజుల్లో.. ఒక చిన్న హగ్ కూడా మనం రిలీఫ్ ఫీల్ అయ్యేలా చేస్తుంది. మైండ్ టెన్షన్‌గా ఉన్నప్పుడు ప్రేమతో లవ్డ్ వన్‌ని నిమిషాలపాటు హత్తుకున్నప్పుడు ఎందుకు ప్రశాంతంగా అనిపిస్తుందంటే.. అసలు కారణం ఇదే.

### పెయిన్ రిలీఫ్

మన బాడీలో ఎండోర్ఫిన్స్ అనే హార్మోన్లు రిలీజ్ అవుతాయి. ఇవి నాచురల్ పెయిన్ కిల్లర్స్ లాగా పనిచేస్తాయి. తలనొప్పి, బాడీ పెయిన్స్ లాంటి చిన్న చిన్న నొప్పులు కూడా హగ్ వల్ల తగ్గిపోతాయి. ఎమోషనల్ గా లో ఫీల్ అయినప్పుడు లేదా ఫిజికల్ గా అనీజీగా ఉన్నప్పుడు ఒక మంచి ఆలింగనం ఎంతో రిలీఫ్ ఇస్తుంది.

### ఇమ్యూనిటీ సిస్టమ్‌కు పవర్

హగ్ వల్ల బాడీలో వైట్ బ్లడ్ సెల్స్ (తెల్ల రక్తకణాలు) ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి బాడీని వ్యాధుల నుంచి కాపాడే సెల్స్. అందుకే ప్రేమగా, అటాచ్‌మెంట్‌తో జీవించేవాళ్లు హెల్దీగా ఉండే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. ఒక నార్మల్ హగ్ వల్ల కలిగే బెనిఫిట్స్ షాకింగ్‌గా ఉంటాయి. ఇది కేవలం ఒక ఎమోషనల్ రెస్పాన్స్ మాత్రమే కాదు.. ఇది మన హెల్త్‌ను కాపాడే ఒక పవర్‌ఫుల్ టూల్ కూడా. ప్రతిరోజూ మీ పార్ట్‌నర్‌ని ప్రేమగా హత్తుకోండి. మీ బాడీకి, మైండ్‌కి అది ఒక చిన్న మ్యాజికల్ మెడిసిన్ లా పనిచేస్తుంది.

## జీవితం సుఖ సంతోషాలతో సాగిపోవాలంటే కోడి పుంజు,

# కాకి నుంచి ఈ లక్షణాలు నేర్చుకోమంటున్న చాణక్య



ఆచార్య చాణక్యుడు చెప్పిన జ్ఞానం నేటి కాలానికి కూడా సందర్భోచితంగా ఉంది. ఈ సూత్రాలు, కఠినంగా అనిపించినప్పటికీ.. ఈ సత్యాలు ఆనందం, శ్రేయస్సుకు కీలకం. అంతేకాదు చాణక్య చెప్పిన విషయాలు వ్యక్తులను విజయం వైపు నడిపిస్తాయి. చాణక్య రాసిన 'చాణక్య నీతి' ఆరవ అధ్యాయంలో.. కాకులకు, కోడి పుంజులకు ఉన్న నిర్దిష్ట లక్షణాలను గురించి ప్రస్తావించాడు. ఈ లక్షణాలను మనిషని అలవర్చుకుంటే.. జీవితంలో పురోగతికి దారితీస్తుంది. చాణక్య నీతి ప్రకారం కాకులు, కోడి పుంజుల నుంచి కొన్ని లక్షణాలను నేర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అంటే చాణక్య నీతి ప్రకారం కోడి పుంజు నుంచి నాలుగు అలవాట్లను అంటే సమయానికి మేల్కొనడం, యుద్ధానికి సిద్ధంగా ఉండటం, కుటుంబం, స్నేహితులతో పంచుకోవడం, సొంత ప్రయత్నాల ద్వారా సంపాదించడం నేర్చుకోవాలి. అదేవిధంగా కాకి నుంచి చర్యలలో గోప్యతను కాపాడుకోవడం, ఎటువంటి పరిస్థితులలోనైనా ఓర్పుగా ఉండడం, సకాలంలో పొదుపు చేయడం, అప్రమత్తంగా ఉండటం, ఎవరినీ సులభంగా నమ్మకపోవడం వంటి ఈ అలవాట్లను మనిషి నేర్చుకోవడం వలన కెరీర్, వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు లేకుండా పురోగతి సాధించవచ్చు.

**కాకుల నుంచి నేర్చుకోవలసిన లక్షణాలు:** స్థిరం కాకులు పరిస్థితికి అనుగుణంగా కదలడానికి, వివేకంతో వ్యవహరించే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి, సవాలుతో కూడిన పరిస్థితులను నావిగేట్ చేయడానికి ఇది ఒక విలువైన నైపుణ్యం. వనరులు: కాకులు ఆహారాన్ని కనుగొనడంలో, విభిన్న వాతావరణాలకు అనుగుణంగా తమని తాము మలచుకోవడంలో నైపుణ్యం కలిగి ఉన్నాయి. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం ప్రాముఖ్యతను ఇవి తెలియజేస్తున్నాయి. **అప్రమత్తత:** కాకులు నిరంతరం అప్రమత్తంగా ఉంటాయి. సంభావ్య ప్రమాదాలు, అవకాశాలను గమనిస్తాయి. ఈ లక్షణాలు మనుషులు తమ పరిసరాల గురించి తెలుసుకుని, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

### కోడి పుంజు నుంచి నేర్చుకోవలసిన లక్షణాలు:

**ధైర్యం:** తమకంటే ఎంత పెద్ద జంతువులను ఎదుర్కొనాల్సి వచ్చినా కోళ్ళు భయపడవు. అందుకే యుద్ధానికి సిద్ధంగా ఉంటూ కోళ్ళు ధైర్యసాహసాలతో ప్రసిద్ధి చెందాయి. ఇది సవాళ్లను దృఢ సంకల్పంతో ఎదుర్కోవడం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. అప్రమత్తత ఇవి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటాయి. ముఖ్యంగా సమయానికి మేల్కొంటాయి. అవగాహన, సంసిద్ధతను కొనసాగించడానికి దీనిని అన్వయించవచ్చు.

**వనరులను సేకరించడం:** కోడి పుంజు ఆహారం, వనరుల కోసం శ్రద్ధగా వెతుకుతాయి. తాను సంపాదించిన ఆహారాన్ని కుటుంబం, స్నేహితులతో పంచుకుంటాయి. ఇలా కష్టపడి పనిచేయడం ఎంత విలువైనదో బోధిస్తున్నాయి. ఇవి తమను తాము మాత్రమే కాదు ఇతరులను కూడా పోషిస్తాయి.

### మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.

# బియ్యం కడగకుండా వంట చేస్తే ఆరోగ్యానికి ఎంత ప్రమాదమో తెలుసా..?



బియ్యం ఉడికించే ముందు శుభ్రంగా కడగడం చాలా ముఖ్యం. దీన్ని లైట్ తీసుకుంటే హెల్త్ ప్రాబ్లమ్స్, టేస్ట్ మారిపోవడం, అజీర్తి లాంటి ఇష్యూస్ వస్తాయి. అంతేకాదు బియ్యాన్ని కనీసం 10 నిమిషాలు నీటిలో నానబెట్టడం కూడా మంచిది. మన ఇండియన్ మీల్స్ లో బియ్యం లేకుండా భోజనం కంప్లీట్ అవ్వదు. చాలా ఇళ్లలో రోజూ అన్నం వండటం కామనే. వండే ముందు బియ్యాన్ని కడగడం చాలా మంది చేసే నార్మల్ పని. కానీ బియ్యం కడగకపోతే ఏమవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా..? చాలా ప్యాకేజ్డ్ బియ్యం బ్రాండ్లు వండే ముందు కడగాలి అని క్లియర్ గా చెబుతుంటాయి. పండ్లు, కూరగాయలు మట్టిని, బ్యాక్టీరియాను తొలగించడానికి కడిగినట్లే.. బియ్యాన్ని కూడా శుభ్రంగా కడగాలి. అందుకే బియ్యం క్లీన్ గా కడగడం చాలా అవసరం. ఇప్పుడు మనం బియ్యం కడగకపోతే ఎదురయ్యే డేంజర్స్ గురించి తెలుసుకుందాం.

**హెల్త్ ప్రాబ్లమ్స్**

బియ్యం శుభ్రంగా కడగకపోతే అందులో ఉండే ధూళి, మురికి, సూక్ష్మజీవులు బాడీకి హాని చేయొచ్చు. ఇలాంటి బియ్యాన్ని రెగ్యులర్ గా తింటే జీర్ణ సంబంధిత సమస్యలు, అలర్జీలు లాంటి హెల్త్ ఇష్యూస్ వచ్చే ఛాన్స్ ఉంది.

**టేస్ట్ మారిపోతుంది**

కడగని బియ్యం వండినప్పుడు వింత టేస్ట్ వస్తుంది. కొన్నిసార్లు బియ్యం వాసనగా ఉండొచ్చు లేదా కాస్త చేదుగా కూడా అనిపించొచ్చు. దీని వల్ల భోజనం చేసే ఎక్స్‌పీరియన్స్ మొత్తం స్పాయిల్ అవుతుంది.

**అతిగా ఉడికిన బియ్యం**

బియ్యం కడగకపోతే కుకింగ్ టైంలో అతుక్కుపోవడం లేదా మరీ మెత్తగా ఉడికిపోయే ప్రమాదం ఉంటుంది. దాని వల్ల బియ్యం ఆకృతి, టెక్స్చర్ మీకు నచ్చకపోవచ్చు.

జీర్ణక్రియకు ఇబ్బంది

బియ్యం సరిగ్గా కడగకపోతే అది ఈవెన్ గా ఉడకకపోవచ్చు. అలా ఉడికిన బియ్యం మన జీర్ణక్రియకు కాస్త కష్టంగా మారుతుంది.

**సరైన విధానం**

కాబట్టి బియ్యం వండే ముందు కనీసం రెండు నుంచి మూడుసార్లు శుభ్రమైన నీటితో బాగా కడగాలి. ఇలా చేస్తే బియ్యం టేస్టీగా ఉండటమే కాకుండా హెల్త్‌కి కూడా మంచిది. బియ్యాన్ని కడిగిన తర్వాత కనీసం 10 నిమిషాలపాటు నీటిలో నానబెట్టడం మంచిది. ఇలా చేస్తే బియ్యం త్వరగా.. ఇలా చేస్తే బియ్యం టేస్టీగా, హెల్దీగా, జీర్ణం అవ్వడానికి ఈజీగా తయారవుతుంది. ఈ టిప్స్ ఫాలో అయ్యి హెల్దీగా ఉండండి




# ఆషిష్ - దేత్తడి - ఫస్ట్ లుక్.. మాసీవ్ అండ్ ఇంట్రెస్టింగ్

సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమశ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న 60వ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. తమ వారసుడు ఆశిష్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. రౌడీ బాయ్స్ మూవీతో హీరోగా పరిచయమైన ఆశిష్ తరువాత లవ్ మీ పేరుతో హారర్ థ్రిల్లర్‌లో నటించడం, అది ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోవడం తెలిసిందే. దీంతో కొంత విరామం తీసుకున్న ఆశిష్ సరికొత్త కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కొత్త కథను ఎంచుకున్నాడు.వెర్సటైల్ క్యారెక్టర్లతో హీరోగా తనకంటూ ప్రత్యేతను చాటుకోవాలని తొలి సినిమా నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆశిష్ తాజాగా మన కల్చర్‌ని రిప్రజెంట్ చేసే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ మూవీకి ఆదిత్య రావు గంగసాని దర్శకత్వం వహిస్తుండగా ఇందులో ఆశిష్ అత్యంత సహజత్వంతో సాగే స్ట్రీట్ డ్రమ్మర్‌గా నేటీవిటీకి చాలా దగ్గరగా ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఆశిష్ మూడవ ప్రాజెక్ట్‌గా తెరపైకి వస్తునక్న ఈ మూవీని దిల్ రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.విభిన్నమైన కథ, కథనాలతో ఆశిష్‌ని హీరోగా, నటుడిగా నిలబెట్టే రూటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. హీరో ఆశిష్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి దేత్తడి అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఇక ఫస్ట్ లుక్‌లో హీరో ఆశిష్ టైటిల్‌కు తగ్గట్టుగానే మాసీవ్ క్యారెక్టర్‌లో స్ట్రీట్ డ్రమ్మర్‌గా కనిపించడంఅందరిని ఆకట్టుకుంటోంది. ఆశిష్ మాసీవ్ లుక్‌లో డ్రమ్మర్‌గా కనిపిస్తున్న తీరు ప్రాజెక్ట్‌పై అందరిలోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది.టైటిల్‌తో పాటు క్యాప్షన్ కూడా ఇంట్రెస్ట్‌ని క్రిమయేట్ చేస్తోంది. %-%గాడ్ ఫటీతో ఫటీ మగర్ నవాబి నా ఘటీ%-% అనే క్యాప్షన్‌ని చూస్తుంటే ఈ సారి ఆశిష్ పక్కా రూటెడ్ స్టోరీతో రా కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని స్పష్టమవుతోంది. అంతే కాకుండా ఆశిష్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్, క్యాప్షన్‌ని బట్టి ఈ మూవీ పక్కా తెలంగాణ స్లాంగ్‌తో సాగుతుందని తెలుస్తోంది. తెలంగాణ నేపథ్య కథలతో విజయాలు అందుకుంటున్న దిల్ రాజు మరో సారి అదే స్లాంగ్‌ని, అదే నేపథ్యాన్ని ఆశిష్ కోసం ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు ఎవరూ టచ్ చేయని నేపథ్యంలో రానున్న ఈ మూవీ ఆశిష్‌కు హీరోగా సరికొత్త ఇమేజ్‌ని అందించడం ఖాయం అని మేకర్స్ భావిస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో విభిన్నమైన కథగా రూపొందనున్న ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

# భాగ్యం వాటికి సై.. ఇక తిరుగులేదంతే..?



టాలీవుడ్ లో ఉన్న హీరోయిన్స్ కొరత గురించి తెలిసిందే. ఈ టైం లో కాస్త అందం అభినయం ఉండి ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసే టాలెంట్ ఉంటే చాలు అలాంటి వారికి స్టార్ హెూదా ఇచ్చేస్తున్నారు. టాలీవుడ్ లో ఉన్న హీరోయిన్స్ కొరత గురించి తెలిసిందే. ఈ టైం లో కాస్త అందం అభినయం ఉండి ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసే టాలెంట్ ఉంటే చాలు అలాంటి వారికి స్టార్ హెూదా ఇచ్చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి టైం లోనే వచ్చింది బాలీవుడ్ భామ భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహరాజ్ రవితేజ చేసిన మిస్టర్ బచ్చన్ సినిమాతో అమ్మడు టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే ఆ సినిమా ఫ్లాప్ అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తున్నాయి. భాగ్య శ్రీ ప్రస్తుతం తెలుగులో ఇద్దరు స్టార్స్ తో నటిస్తుంది. ఆ రెండు సినిమాలు కూడా భారీ అంచనాలతో వస్తున్నాయి. అందులో ఒకటి విజయ్ దేవరకొండ ఒక సినిమా కాగా.. .. రెండోది రామ్ తో చేస్తున్న సినిమా. ఈ రెండు సినిమాల మీద భారీ హైప్ ఉంది. ఐతే రామ్ తో భాగ్యశ్రీ చేసే సినిమా లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఆ సినిమాలో వీరిద్దరి జోడీ అదిరిపోతుందట. ఈ సినిమా టైం లోనే రామ్ తో భాగ్య శ్రీ కాస్త క్లోజ్ గా ఉంటుందని.. ఇద్దరు ప్రేమలో పడ్డారన్నట్టు వార్తలు వచ్చాయి. మరోపక్క విజయ్ దేవరకొండతో చేస్తున్న సినిమాకు అమ్మడు పూర్తి న్యాయం చేస్తుంది. ఈ సినిమాలో భాగ్య శ్రీ లిప్ లాక్స్ కూడా చేసిందని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ సినిమాలో హీరోయిన్ తో లిప్ లాక్ ఇస్తే ఆ సినిమా హిట్ అయినట్టే. మొదట్లో ఈ సెంటిమెంట్ విజయ్ కి బాగా వర్క్ అవుట్ అయ్యింది. ఐతే ఆ తర్వాత హీరోయిన్ లిప్ లాక్స్ కూడా సక్సెస్ చేయలేదు. ఐతే భాగ్య శ్రీ మాత్రం అవసరం ఐతే లిప్ లాక్ కి కూడా సిద్ధమే అని ప్రూవ్ చేసింది. లేటెస్ట్ గా విజయ్ దేవరకొండతో అమ్మడు లిప్ లాక్ చేసిన సాంగ్ రిలీజైంది. సో ఈ సాంగ్ ప్రోమో చూసిన ఆడియన్స్ భాగ్య శ్రీ ఇలా లిప్ లాక్స్ తో కూడా రెచ్చిపోతే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ లో టాప్ చెయిర్ ఇచ్చేయడం గ్యారెంటీ అనేస్తున్నారు. విజయ్, రామ్ సినిమాలతో పాటు దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ కాంత సినిమా చేస్తుంది. ఆ సినిమాలో రామా కూడా నటిస్తున్నాడు.

# టిల్లు కోసమే రాధిక వెయిటింగ్..?



డీజే టిల్లు సినిమాతో సిద్ధు ఎంత పాపులర్ అయ్యాడో ఆ సినిమా హీరోయిన్ నేహా శెట్టి కూడా క్రేజ్ తెచ్చుకుంది. అంతకుముందు అమ్మడు చేసిన సినిమాలు అంతగా గుర్తింపు తీసుకు రాలేదు కానీ డీజే టిల్లులో చేసిన రాధిక పాత్ర ఆమెను పాపులర్ అయ్యేలా చేశాయి. ఆ సినిమా తర్వాత నేహాకి వరుస ఆఫర్లు వచ్చాయి. ఐతే ఆ సినిమాలు కూడా క్రేజీ సినిమాలే అయినా ఎందుకో అమ్మడికి అవి సక్సెస్ అందించలేకపోయాయి. నేహా శెట్టి మా కా దాస్ విశ్వక్ సేన్ తో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో ఫిమేల్ లీడ్ గా చేసింది.ఆ సినిమాలో ఆమె క్లాసీ లుక్స్ ఇంప్రెస్ చేశాయి. కానీ ఎందుకో అమ్మడికి ఆ తర్వాత ఛాన్స్ లు రాలేదు. ఇక టిల్లు స్క్వేర్ లో కూడా సర్ ప్రైజ్ క్యామియో చేసిన నేహా శెట్టి ఆ సినిమా 100 కోట్లు కొట్టినా కూడా అమ్మడికి ఎలాంటి యూజ్ లేకుండా పోయింది. ఆల్రెడీ హీరోయిన్ గా చేసింది కాబట్టి వేరే రోల్స్ చేసే ఛాన్స్ లేదు. అందుకే నేహా శెట్టి మళ్లీ ఆలోచనలో పడింది.స్పెషల్ సాంగ్స్ చేసేందుకు రెడీ అంటున్నా అలాంటి అవకాశాలు రావట్లేదు. ఐతే నేహా శెట్టి తిరిగి ఫాంలోకి రావాలంటే మళ్లీ అమ్మడికి టిల్లు ఛాన్స్ ఇవ్వాల్సిందే. టిల్లు క్యూబ్ ఎప్పుడు తీసినా నేహా శెట్టికి అందులో ఒక పాత్ర కన్ఫర్మ్ అవుతుంది. ఆ సీక్వెల్ ఎన్ని కథలతో తీసినా ఈ రాధిక పాత్ర కొనసాగుతూనే ఉంటుంది. నేహా శెట్టి మాత్రమే కాదు టిల్లు స్క్వేర్ లో అనుపమ ఆ రేంజ్ లో రెచ్చిపోయినా కూడా ఆమెకు కూడా పెద్దగా కలిసి రాలేదు.సిద్ధుకి మాత్రమే టిల్లు స్క్వేర్ విక్టరీ కలిసొచ్చింది. ఐతే అతను కూడా జాక్ తో షాక్ తిన్నాడు. నెక్స్ట్ తెలుసు కదా హిట్ కొట్టాల్సిన పరిస్థితి ఉంది. మరి టిల్లు హీరోయిన్స్ పరిస్థితి ఇలా అవ్వడం వెనుక రీజన్ పూర్తిగా టిల్లు డామినేషనే అని చెప్పుకోవచ్చు. నేహా శెట్టి మాత్రం తనకున్న ఆ రాధిక ఇమేజ్ ని తీసేసి వచ్చిన పాత్రలను నచ్చిన కథలను చేయాలని చూస్తుంది. ఐతే అలాంటి అవకాశాల కోసం ఎదురుచూడక తప్పట్లేదు.మరోపక్క సినిమాలు లేక ఖాళీగా ఉన్న నేహా శెట్టి రకరకాల ఫోటో షూట్స్ తో అలరిస్తుంది. టిల్లు ఫ్యాన్స్ అంతా కూడా రాధిక చేసే ఈ ఫోటో షూట్స్ చూసి ఎంజాయ్ చేస్తున్నారు.

# బాలయ్య సినిమాలో అప్పుడు తమ్ముడు.. ఇప్పుడు అన్న?




నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న అఖండ 2 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అఖండ బాలయ్య కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. దాంతో అఖండ 2 సినిమాపై అంచనాలు సహజంగానే భారీగా ఉన్నాయి. పైగా బాలకృష్ణ నటించిన ఇటీవల సినిమాల వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌గా నిలిచాయి. దాంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అఖండ 2 సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే విశ్వాసంతో నందమూరి ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలకృష్ణ ఈ సినిమాలో రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు.డాకు మహారాజ్ సినిమాలో పవర్ ఫుల్ స్టైలిష్ విలన్‌గా బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటించిన విషయం తెల్సిందే. ఇటీవల తెలుగు ప్రేక్షకులకు బాబీ డియోల్ తెగ నచ్చేస్తున్నాడు. అతడి నటన, అతడి స్క్రీన్ అప్పియరెన్స్‌కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. కెరీర్ ఖతం అనుకున్న బాబీ డియోల్‌కి తెలుగు దర్శకుడు సందీప్ వంగ 'యానిమల్' సినిమాతో మంచి బ్రేక్ ఇచ్చిన విషయం తెల్సిందే. దాంతో తెలుగులో బాబీ డియోల్ ఎక్కువ సినిమాలు చేస్తున్నాడు. తమ్ముడు బాబీ డియోల్ తెలుగులో వరుస సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో అన్న సన్నీ డియోల్ సైతం తెలుగులో ఎంట్రీకి సిద్ధం అయ్యాడు.చాలా కాలంగా సరైన హిట్ లేక ఢీలా పడ్డ స్టార్ నటుడు సన్నీ డియోల్‌కి గదర్ 2 సినిమాతో మంచి బ్లాక్ బస్టర్ దక్కింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లు నమోదు చేయడంతో మరోసారి బాలీవుడ్‌లో సన్నీ డియోల్ బిజీ అయ్యాడు. గదర్ 2 సినిమా తర్వాత సన్నీ డియోల్ నుంచి జాట్ సినిమా వచ్చింది. తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. బాలయ్య ప్రస్తుతం చేస్తున్న అఖండ 2 సినిమాలో సన్నీ డియోల్‌ను నటింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే జరగబోతున్న జార్జియా షెడ్యూల్‌లో సన్నీ డియోల్ పాల్గొనబోతున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.అఖండ 2 సినిమాలో బాలకృష్ణ అఘోర గెటప్‌లో కనిపించబోతున్నాడు. ఆ సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయి. ఆ సీన్స్‌లో విలన్ రోల్‌ను బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్‌తో చేయిస్తే కచ్చితంగా మంచి స్పందన దక్కుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ముఖ్యంగా బాలీవుడ్‌లో సినిమాకు మంచి బజ్ క్రియేట్ కావాలి అంటే సినిమాలో ఆయన ఉండాలని భావిస్తున్నారు. బాలీవుడ్‌లో అఖండ 2 సినిమాకు మంచి వసూళ్లు వస్తాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది. సనాతన ధర్మ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకు తగ్గట్లుగా బాలీవుడ్ స్టార్ కాస్ట్ ఈ సినిమాలో ఉంటే హిందీ ప్రేక్షకులు అఖండ 2 కి క్యూ కట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## 25 ఏళ్లలో స్టార్ హీరోయిన్

# ఆర్జన షాకిస్తోందే!



తెలుగు, తమిళంలో అగ్ర కథానాయికగా కొనసాగుతున్న త్రిష తన రెండున్నర దశాబ్దాల కెరీర్ లో ఏ మేరకు ఆస్తుల్ని సంపాదించింది? ఈ ప్రశ్నకు సమాధానం వెతికితే... జాతీయ మీడియా వివరాల ప్రకారం.. త్రిష రూ.90 కోట్ల ఆస్తులను కూడగట్టిందని సమాచారం. 1999లో జోడి అనే చిత్రంతో నటిగా పరిశ్రమలో అడుగుపెట్టిన త్రిషకు టాలీవుడ్ గొప్ప గుర్తింపును ఇచ్చింది. ప్రభాస్ సరసన వర్షం త్రిష కెరీర్ గేమ్ ఛేంజర్. ఆ తర్వాత కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. నిన్న మొన్నటి పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీ సినిమాల వరకూ త్రిష అజేయమైన ప్రయాణాన్ని సాగించింది.త్రిష ఒక్కో సినిమాకు రూ.3 కోట్లకు పైగా పారితోషికం అందుకుంటోంది. వాణిజ్య ప్రకటనల ఏడాది కాంట్రాక్ట్ కోసం రూ.9 కోట్లకు పైగా సంపాదిస్తుంది. పొన్నియిన్ సెల్వన్: 1 విజయం తర్వాత లియో కోసం రూ.5 కోట్లకు పారితోషికాన్ని పెంచిందని కథనాలొచ్చాయి. త్రిషకు పలు నగరాల్లో ఆస్తులు ఉన్నాయి. హైదరాబాద్ లో 6 కోట్ల ఖరీదు చేసే ఇల్లు, చెన్నైలో 10 కోట్ల విలువ చేసే విలాసవంతమైన ఇల్లు ఉన్నాయి. త్రిష కార్ల గ్యారేజీలో కోట్లాది రూపాయల విలువ చేసే లగ్జరీ కార్లు ఉన్నాయి. రూ.63 లక్షల నుండి రూ.80 లక్షల రేంజులో పలు బ్రాండెడ్ కార్లను కొనుగోలు చేసింది. మరో రెండు మూడేళ్లలో పెరుగుతున్న ధరలు, మార్కెట్ విలువ దృష్ట్యా త్రిష 100 కోట్ల నికర ఆస్తుల క్లబ్ లో చేరుతుందని అంచనా.త్రిష చివరిసారిగా అజిత్ చిత్రం విదాముయార్చిలో కనిపించింది. ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. తదుపరి మెగాస్టార్ విశ్వంభరలో నటిస్తోంది. పలువురు సీనియర్ హీరోలకు త్రిష బెస్ట్ ఆప్షన్ గా ఉంది. 41 ఏజ్‌లోను నేటితరం కథానాయికలతో పోటీపడుతూ త్రిష కెరీర్ జర్నీని విజయవంతంగా కొనసాగిస్తోంది.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.